జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

## మహబూబ్‌నగర్

నాగర్ కర్నూల్, వనపర్తి
జోగులాంబ గద్వాల
నారాయణపేట

బుధవారం, జూన్ 3, 2026 | పేజీలు :13








## 4న మఖ్తల్ లో సీఎం రేవంత్ రెడ్డి పర్యటన

భద్రతా ఏర్పాట్లను పరిశీలించిన: జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్



### తెలంగాణ రైజింగ్ 2047 విజన్ తో ప్రజా ప్రభుత్వం

# ముందుకు సాగుతోంది

రాష్ట్ర క్రీడ, పాడి పరిశ్రమాభివృద్ధి, పశుసంవర్ధక,మత్స్య, యువజన సేవల శాఖ మంత్రి వాకిటి శ్రీహరి





**నారాయణపేట ప్రతినిధి జూన్ 02 ప్రజా జ్యోతి**

రాష్ట్ర అవతరణ దినోత్సవ సందర్భంగా రాష్ట్ర ప్రజానీకానికి నా హృదయపూర్వక శుభాకాంక్షలు. రాష్ట్ర సాధన కోసం ప్రాణాలర్పించిన అమరవీరులకు ఘన నివాళులు అర్పిస్తున్నాను.తెలంగాణ రాష్ట్రాన్ని భారతదేశం లోను ప్రపంచ స్థాయిలో అగ్రస్థానంలో నిలిపేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలో తెలంగాణ రైజింగ్ 2047 విజన్ తో ప్రజా ప్రభుత్వం ముందుకు సాగుతోంది. తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి ఆర్థిక, సామాజిక,పరిపాలన రంగాల్లో ఆదర్శవంతమైన లక్ష్యాలతో తెలంగాణ రైజింగ్ 2047

### ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటనను

# విజయవంతం చేయాలి

ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలకు ఆదేశాలిచ్చిన రాష్ట్ర మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, జూపల్లి కృష్ణారావు




### జిల్లా సంక్షేమం అభివృద్ధిలో

# అగ్రగామిగా రాణిస్తుంది

- ఘనంగా నిర్వహించిన 13వ తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు
-విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్న వేడుకలు
-అభివృద్ధిలో ప్రపంచానికి పోటీపడుతున్న తెలంగాణ, జి. చిన్నారెడ్డి



## తెలంగాణ రైజింగ్ 2047 విజన్ తో ప్రజా ప్రభుత్వం ముందుకు సాగుతోంది

విజన్ డాక్యుమెంటును రూపొందించినట్టు ముఖ్యమంత్రి గారు ఇటీవల జరిగిన నీతి అయోగ్ సమావేశంలో వెల్లడించారు.

తెలంగాణ రైజింగ్ 2047 కీలక అంశాలు
పేదల సంక్షేమం, సమగ్ర పాలసీల రూపకల్పన, ప్రపంచ స్థాయి ఇన్ఫ్రా డెవలప్మెంట్, పారదర్శక సుపరిపాలన లక్ష్యాలకు ప్రాధాన్యమిస్తున్నాం. తెలంగాణ సమగ్ర అభివృద్ధికి ఇప్పటికే వెల్ఫేర్ అండ్ సోషల్ జస్టిస్ పాలసీ, గ్రీన్ ఎనర్జీ పాలసీ, ఇన్ఫ్రా అండ్ ఇండస్ట్రియల్ పాలసీ, టూరిజం పాలసీలను ప్రభుత్వం సిద్ధం చేసింది.

ఆడబిడ్డలకు అండదండలు
ఆడబిడ్డలు ఆనందంగా ఉన్న ఇంట మహాలక్ష్మి తాండవిస్తుంది. అందుకే రాష్ట్రంలో కోటి మంది ఆడబిడ్డలను కోటీశ్వరులను చేయాలన్న సంకల్పంతో ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేపట్టింది. ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం, 500 రూపాయలకే వంటగ్యాస్ సరఫరా, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ సరఫరా ఇందిరమ్మ ఇల్లు వంటి పథకాలతో పాటు సంపన్నులతో సమానంగా తెలంగాణ మహిళలతో విద్యుత్ ప్లాంట్లు కూడా ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. మహిళా సంఘాల ద్వారా పెట్రోల్ బంకుల నిర్వహణ, మహిళా శక్తి క్యాంటీన్ల నిర్వహణ, శిల్పారామంలో 100 ఇందిరా మహిళ శక్తి స్టాళ్లను ప్రభుత్వం ప్రారంభించింది. మహిళా సంఘాల ద్వారా 600 బస్సులు కొనుగోలు చేయించి ఆర్టీసీకి అద్దెకు ఇవ్వాలని నిర్ణయించాం. ఇందులో 150 బస్సులు ఇప్పటికే అందజేయడం జరిగింది.

రైతులకు రుణ విముక్తి
దేశ వ్యవసాయ చరిత్రలో నిలిచిపోయేలా అధికారంలోకి వచ్చిన కేవలం ఎనిమిది నెలల కాలంలో 25 లక్షల 35 వేల 964 మంది రైతులను రుణ విముక్తులను చేయడం జరిగింది. 20 వేల 617 కోట్ల రూపాయల రుణమాఫీ చేశాము. రైతు భరోసా కింద ఎకరానికి 12వేల రూపాయలు ఆర్థిక సహాయం అందిస్తున్నాము. రైతులు పండించిన ప్రతి గింజను కొనుగోలు చేస్తూ ధాన్యం కొనుగోలు చేసిన 24 గంటల్లో రైతు ఖాతాలో నగదు జమ చేస్తున్నాము. సన్న ధాన్యానికి క్వింటాలుకు 500 రూపాయల బోనస్ చెల్లిస్తున్నాము. గతేడాది 2.90 కోట్ల టన్నుల ధాన్యం పండించి తెలంగాణ రైతులు దేశానికి ఆదర్శంగా నిలిచారు.

నిరుపేదలకు సన్నబియ్యం

పేదల ఆకలి తీర్చటం తోపాటు వారు ఆత్మగౌరవంతో జీవించేందుకు ఇందిరమ్మ ఇల్లు,సన్న బియ్యం పథకాలను అమలు చేస్తున్నాం.

ఎస్సీ వర్గీకరణతో సామాజిక న్యాయం

సంక్షేమంతో పాటు సామాజిక న్యాయంలో సైతం తెలంగాణ... దేశానికి దిశా నిర్దేశం చేస్తోంది. పారదర్శకంగా కుల గణన నిర్వహించి బీసీలకు 42% రిజర్వేషన్లు ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించింది.

యువతకు ఉపాధి ఉద్యోగాలు
ఈ రాష్ట్ర యువత ప్రజా ప్రభుత్వ నిజమైన నిర్మాతలు. వారి భవిష్యత్తుకు గ్యారెంటీ ఇస్తూ యువత ఉపాధి ఉద్యోగ కల్పనే లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తోంది. రాజీవ్ అభయ హస్తం పథకం కింద సివిల్స్ చదివే వారికి ఆర్థిక సహాయం అందిస్తున్నాము. 25 ఎకరాల సువిశాల విస్తీర్ణంలో 58 యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ మోడల్ స్కూల్ నిర్మాణానికి శ్రీకారం చుట్టాం.

ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం
రాష్ట్రంలో నిరుపేదలకు నియోజకవర్గానికి 3500 చొప్పున ఇందిరమ్మ ఇళ్లనిర్మాణం చేపట్టాము. రాష్ట్రంలో మొత్తం 4 లక్షల 50 వేల ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం లక్ష్యంగా పెట్టుకున్నాం . ఇప్పటికే గృహ నిర్మాణాల ప్రారంభమై నిర్మాణ దశలను బట్టి లబ్ధిదారుల ఖాతాలలో నగదు జమ చేయడం జరిగింది. గిరిజన ప్రాంతాలలోని చెంచులకు పదివేల గృహాలు కేటాయించాము.

నారాయణపేట జిల్లాలో బాధిత మహిళలు బాలికల సంరక్షణ అర్థం నూతన భరోసా సెంటర్ జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేయడం జరిగింది. జిల్లా కేంద్రంలో రోడ్డు ప్రమాదాల నివారణకు ట్రాఫిక్ నియంత్రణకు నూతనంగా ట్రాఫిక్ సిగ్నల్స్ ఏర్పాటు చేయడం జరిగింది.
జిల్లా ఎస్పీ కార్యాలయం డిపిఓ భవన నిర్మాణానికి ఏడు ఎకరాలలో 38 కోట్ల రూపాయలు మంజూరు చేయడం జరిగింది. శాంతి భద్రతల నిర్వహణకు అహర్నిశలు కృషి చేస్తున్న జిల్లా పోలీస్ యంత్రాంగానికి అభినందనలు తెలియజేసుకుంటున్నాను.

నారాయణపేట జిల్లా సర్వతోముఖాభివృద్ధికై మనమందరం పునరంకితమవుదామని విజ్ఞప్తి చేస్తూ ప్రగతి బాటలో ప్రతి ఒక్కరూ సహకారం అందించాలని కోరుకుంటూ తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను.

## 4న మఖ్తల్ లో సీఎం రేవంత్ రెడ్డి పర్యటన

మఖ్తల్ నియోజకవర్గ ప్రతినిధి, జూన్ 02 (ప్రజా జ్యోతి): ఈ నెల 4వ తేదీన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నారాయణపేట జిల్లాలో పర్యటించనున్న నేపథ్యంలో మఖ్తల్ టౌన్ లోని జ్యోతి బాబులే గురుకుల పాఠశాలలో ఏలిపాడు స్థలాలను మరియు మండలంలోని కాట్రేవుపల్లి శివారులో ప్రతిపాదిత మఖ్తల్--నారాయణపేట--కొడంగల్ ఎత్తిపోతల పథకం ప్రాంతంలో చేపట్టనున్న ఏరియల్ సర్వే, స్టేజ్ 1 పనులు పరిశీలన కార్యక్రమాల ఏర్పాట్లను జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ ఐపీఎస్ మంగళవారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ (రెవెన్యూ) శ్రీను, ఆర్ అ బి, ఇరిగేషన్, విద్యుత్ శాఖల అధికారులు, పోలీసు శాఖ అధికారులతో కలిసి పర్యటన మార్గాలు, హెలిప్యాడ్ ప్రాంతం, పార్కింగ్ స్థలాలు, వీఐపీ రాకపోకలు, భద్రతా ఏర్పాట్లు, ట్రాఫిక్ నియంత్రణ చర్యలను సమీక్షించారు.ముఖ్యమంత్రి పర్యటన విజయవంతంగా, సురక్షితంగా నిర్వహించేందుకు అన్ని శాఖలు పరస్పర సమన్వయంతో పనిచేయాలని జిల్లా ఎస్పీ సూచించారు. భద్రతా పరంగా ఎలాంటి లోటుపాట్లు లేకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని, హెలిప్యాడ్ పరిసర ప్రాంతాల్లో ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలని, బందోబస్తు విధుల్లో పాల్గొనే అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా విధులు నిర్వహించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పోలీసు శాఖ అధికారులు డీఎస్పీ లింగయ్య, సిఐ రామ్ లాల్, ఎస్ఐ లు రెవెన్యూ,ఆర్ అ బి,ఇరిగేషన్, విద్యుత్ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటనను విజయవంతం చేయాలి

నాగర్ కర్నూల్ జూన్ 2 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)
ఉమ్మడి జిల్లాల్లో నాగర్ కర్నూల్, మహబూబ్ నగర్ ,నారాయణపేట, గద్వాల చేపట్టిన కీలక సాగునీటి ప్రాజెక్టుల సందర్శనకు రానున్న, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటనను విజయవంతం చేసేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని రాష్ట్ర సాగునీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు లు ఆదేశించారు. పర్యటనకు సంబంధించిన అన్ని ఏర్పాట్లను ఎలాంటి లోటుపాట్లు లేకుండా పూర్తి చేయాలని ఉమ్మడి జిల్లా కలెక్టర్లు, ఎస్పీలు, ఎమ్మెల్యేలు, సంబంధిత శాఖల అధికారులకు సూచించారు.మంగళవారం హైదరాబాద్‌లోని బిఆర్ అంబేద్కర్ తెలంగాణ సెక్రటేరియట్ నుంచి ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలకు చెందిన కలెక్టర్లు, పోలీసు సూపరింటెండెంట్లు, ఎమ్మెల్యేలు, ఉన్నతాధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పర్యటన మార్గం, భద్రతా ఏర్పాట్లు, ప్రజా ప్రతినిధుల సమన్వయం, సాగునీటి ప్రాజెక్టుల వద్ద చేపట్టాల్సిన ఏర్పాట్లపై సవివరంగా మంత్రులు అధికారులతో చర్చించారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ...రాష్ట్ర ప్రభుత్వం రైతాంగ సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని అన్నారు. ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా ప్రాజెక్టుల ప్రాధాన్యత, వాటి ద్వారా సాగులోకి వచ్చిన కొత్త ఆయకట్టు, రైతులకు కలిగిన ప్రయోజనాలు, భవిష్యత్ కార్యాచరణ తదితర అంశాలను సమగ్రంగా ముఖ్యమంత్రికి అధికారులకు సూచించారు. పర్యటనలో పాల్గొనే వారికి ఎలాంటి అసౌకర్యం కలగకుండా తాగునీరు, రవాణా, వైద్య సదుపాయాలు తదితర ఏర్పాట్లను ముందుగానే పూర్తి చేయాలని...ఆదేశించారు.ముఖ్యమంత్రి పర్యటించే ప్రాంతాల్లో అవసరమైన ముందస్తు చర్యలతో పాటు సాగునీటి ప్రాజెక్టుల సందర్శనకు ముందస్తు ఏర్పాట్లు పూర్తి చేయాలని మంత్రి అధికారులను ఆదేశించారు.మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి పర్యటన రాష్ట్ర ప్రభుత్వ ప్రతిష్ఠాత్మక కార్యక్రమమని, జిల్లాల వారీగా అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించి అన్ని ఏర్పాట్లను సమయానికి పూర్తి చేయాలని సూచించారు. భద్రతా ఏర్పాట్ల విషయంలో ఎలాంటి నిర్లక్ష్యానికి తావులేకుండా పోలీసు శాఖ అప్రమత్తంగా వ్యవహరించాలని, ప్రజాప్రతినిధులు మరియు అధికారుల మధ్య సమన్వయం మరింత మెరుగుపడేలా చర్యలు తీసుకోవాలని మంత్రి జూపల్లి సూచించారు.అదేవిధంగా ముఖ్యమంత్రి ప్రాజెక్టుల సందర్శన పనుల పురోగతి తదితర అంశాలపై సుదీర్ఘంగా చర్చించే అవకాశం ఉందని అందుకు అనుగుణంగా ఏర్పాట్లు చేయాలని మంత్రి అధికారులకు సూచించారు.నాగర్ కర్నూల్ కలెక్టరేట్ నుండి జిల్లా ఎస్పీ డాక్టర్ సంగ్రామ్ సింగ్ జీ పాటిల్ తో కలిసి జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్ వీడియో కాన్ఫరెన్స్ సమావేశానికి హాజరయ్యారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ సమావేశంలో అదనపు కలెక్టర్లు అమరేందర్,దేవ సహాయం, ముఖ్యమంత్రి భద్రతా అధికారులు శ్రీధర్, ప్రకాష్, పాలమూరు రంగారెడ్డి ఎస్సీ పార్థసారథి, ఇరిగేషన్ అధికారులు మురళి, పాల్గొన్నారు.

## జిల్లా సంక్షేమం అభివృద్ధిలో అగ్రగామిగా రాణిస్తుంది

నాగర్ కర్నూల్ జూన్ 2( ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)
నాగర్ కర్నూల్ జిల్లా సంక్షేమం అభివృద్ధిలో ముందుకు దూసుకెళ్తుందని రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు జి చిన్నారెడ్డి అన్నారు. రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులుమంగళవారం నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలోని పోలీస్ పరేడ్ మైదానంలో 13వ తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలలో నాగర్‌కర్నూల్ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ మల్లు రవి, జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్, జిల్లా ఎస్పీ డాక్టర్ సంగ్రామ్ సింగ్ జీ పాటిల్, నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యే డాక్టర్ కూచుకుళ్ల రాజేష్ రెడ్డి, జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు జి. చిన్నారెడ్డి ముఖ్య అతిథిగా హాజరై, జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి ప్రజలకు శు భాకాంక్షలు తెలిపారు.కార్యక్రమ ప్రాంగణానికి చేరుకున్న ముఖ్య అతిథికి జిల్లా కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్, జిల్లా పోలీసు సూపరింటెండెంట్ డాక్టర్ సంగ్రామ్ సింగ్ జీ పాటిల్ పూలమొక్కలు అందజేసి ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆయన పోలీసు బలగాల గౌరవ వందనాన్ని స్వీకరించారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ప్రాణత్యాగం చేసిన అమరవీరుల స్మారక స్తూపం వద్ద పుష్పగుచ్ఛం సమర్పించి,నివాళులర్పించారు.ఈ సందర్భంగా జి. చిన్నారెడ్డి మాట్లాడుతూ,ఎన్నో త్యాగాలు, పోరాటాల ఫలితంగా ఏర్పడిన తెలంగాణ రాష్ట్రం నేడు దేశంలోనే అభివృద్ధి, సంక్షేమ రంగాల్లో అగ్రగామిగా నిలిచిందని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సంక్షేమాన్ని లక్ష్యంగా చేసుకుని వివిధ అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతంగా అమలు చేస్తోందని తెలిపారు.
నాగర్‌కర్నూల్ జిల్లా వ్యవసాయం, సాగునీరు, విద్య, వైద్యం, గ్రామీణాభివృద్ధి, మహిళా సాధికారత, మౌలిక సదుపాయాల కల్పన తదితర రంగాల్లో విశేష పురోగతి సాధిస్తోందని పేర్కొన్నారు. జిల్లాలో కొనసాగుతున్న కీలక సాగునీటి ప్రాజెక్టుల పనులు వేగంగా సాగుతున్నాయని, ఈ ప్రాజెక్టులు పూర్తయితే లక్షల ఎకరాలకు సాగునీరు అందే అవకాశం ఉందన్నారు. ఈ నెల 5వ తేదీన ముఖ్యమంత్రి జిల్లాను సందర్శించి ప్రాజెక్టుల పురోగతిని స్వయంగా సమీక్షించనున్నట్లు వెల్లడించారు.వేడుకల్లో భాగంగా జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. జిల్లాలోని వివిధ ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలు, ఉద్యమ స్ఫూర్తిని ప్రతిబింబించే నృత్య ప్రదర్శనలతో ప్రేక్షకులను అలరించారు. తెలంగాణ జానపద కళారూపాలు, సంప్రదాయ సంస్కృతిని ప్రతిబింబించే ప్రదర్శనలు సభికుల ప్రశంసలు అందుకున్నాయి.తెలకపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు ప్రదర్శించిన తెలంగాణ సాంప్రదాయ నృత్యం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఇతర పాఠశాలల విద్యార్థులు తెలంగాణ ఉద్యమ గాథలు, జానపద అంశాలపై చేసిన ప్రదర్శనలు ప్రేక్షకులను కట్టిపడేశాయి.సాంస్కృతిక కార్యక్రమాల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను నాగర్‌కర్నూల్ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ మల్లు రవి, జిల్లా కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్, జిల్లా ఎస్పీ డాక్టర్ సంగ్రామ్ సింగ్ జీ పాటిల్, నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యే డాక్టర్ కూచుకుళ్ల రాజేష్ రెడ్డి అభినందించి ప్రశంసాపత్రాలు, జ్ఞాపికలు, బహుమతులు అందజేశారు.అనంతరం వివిధ ప్రభుత్వ శాఖలు ఏర్పాటు చేసిన ప్రదర్శన స్టాళ్లను ముఖ్య అతిథి, ప్రజాప్రతినిధులు, అధికారులు సందర్శించి సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల అమలు తీరును పరిశీలించారు. ప్రజలకు అందుతున్న సేవలు, సంక్షేమ పథకాల ప్రయోజనాలపై అధికారులను అడిగి తెలుసుకున్నారు.తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను తిలకించేందుకు జిల్లా నలుమూలల నుంచి పెద్ద సంఖ్యలో ప్రజలు, విద్యార్థులు, ఉద్యోగులు, ప్రజాప్రతినిధులు హాజరయ్యారు. విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు, ప్రభుత్వ శాఖల ప్రదర్శన స్టాళ్లు వేడుకలకు మరింత శోభను చేకూర్చాయి.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు అమరేందర్, దేవసహాయం, అదనపు ఎస్పీ రామేశ్వర్, నాగర్‌కర్నూల్ మున్సిపల్ చైర్మన్ తీగల సునేంద్ర, వివిధ శాఖల జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు, మీడియా ప్రతినిధులు, విద్యార్థులు, ప్రజలు పాల్గొన్నారు.

# తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం --12 ఏళ్ల ప్రగతి పథంలో రాష్ట్రం






**అలంపూర్ డివిజన్ (ప్రజాజ్యోతి) జూన్ 02:**
జోగులాంబ గద్వాల జిల్లా ఇటిక్యాల మండలం గోపాల్ దిన్నె గ్రామంలో జూన్ 02 న తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవనీ గ్రామపంచాయతీ కార్యాలయం దగ్గర ప్రాథమిక పాఠశాల దగ్గర ముందుగా తెలంగాణ జాతీయ గీతం పాడి జెండా ఆవిష్కరణ చేసి ఘనంగా జరపడం జరిగింది.అనంతరం గ్రామ సర్పంచ్ వెంకటేశ్వరమ్మ మాట్లాడుతూ..2014 జూన్ 2న భారతదేశంలో 29వ రాష్ట్రంగా తెలంగాణ ఏర్పడగా,నేటితో రాష్ట్రం ఏర్పడి 12 సంవత్సరాలు పూర్తై 13వ సంవత్సరంలోకి అడుగుపెట్టింది.ఈ సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ కార్యాలయాలు,విద్యాసంస్థలు,ప్రజా సంఘాలు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించి అమరవీరుల త్యాగాలను స్మరించుకుంటున్నాయి. తెలంగాణ సాధన కోసం పోరాడిన ఉద్యమకారుల సేవలను గుర్తు చేసుకుంటూ వారికి నివాళులర్పిస్తున్నారు.వ్యవసాయం,సాగునీరు, విద్య,వైద్యం,మౌలిక సదుపాయాలు, పరిశ్రమల రంగాల్లో తెలంగాణ గత 12 ఏళ్లలో గణనీయమైన అభివృద్ధి సాధించిందని పలువురు అభిప్రాయపడుతున్నారురాష్ట్ర ప్రజలు ఐక్యంగా ముందుకు సాగుతూ తెలంగాణను మరింత అభివృద్ధి పథంలో నడిపించాలని మాట్లాడడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ సెక్రెటరీ రామకృష్ణ,గ్రామ సర్పంచ్ వెంకటేశ్వరమ్మ సల్వా రెడ్డి, ప్రధానోపాధ్యాయుడు రాఘవేందర్ రెడ్డి, ఉపాధ్యాయుడు గోపి, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ లలిత,ఉప సర్పంచ్ మరియమ్మ,వార్డ్ మెంబర్స్ వెంకటన్న,రంగస్వామి, యుగంధర్,రాముడు, గ్రామ పెద్దలు కాంగ్రెస్ నాయకుడు మహేశ్వర్ రెడ్డి,గ్రామ పెద్దలు విష్ణు రెడ్డి,శ్రీనివాస్ రెడ్డి, కోటేశ్వర్ రెడ్డి,భీమేశ్వర్ రెడ్డి,బుజ్జి,చంద్రారెడ్డి, ఇమ్మానుయేలు,తదితరులు పాల్గొన్నారు.

# గోపాల్ దిన్నె రైల్వే అండర్‌బ్రిడ్జి కింద గుంతల మయం

**-పట్టించుకోని కాంట్రాక్టర్లు -ప్రజలకు తీవ్ర ఇబ్బందులు**



**ఇటిక్యాల (ప్రజా జ్యోతి) జూన్ 02:**
జోగులాంబ గద్వాల జిల్లా ఇటిక్యాల మండలం గోపాలదిన్నె గ్రామంలో ఆర్.యు.బి. 106 నెంబర్ గల రైల్వే అండర్‌బ్రిడ్జి కింద రహదారి గుంతలతో నిండిపోవడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వర్షం పడితే గుంతల్లో నీరు నిలిచి ప్రమాదాలకు కారణమవుతోంది. ద్విచక్ర వాహనదారులు, విద్యార్థులు,అత్యవసర సేవల వాహనాలు ఈ మార్గంలో ప్రయాణించేందుకు ఇబ్బంది పడుతున్నారు.
రహదారిదెబ్బతిన్నప్పటికీ సంబంధిత కాంట్రాక్టర్లు వారి స్వలాభం కోసం అండర్ బ్రిడ్జి వేసి ప్రజలకు ఇబ్బందులు పెడుతున్నారు అండర్ బ్రిడ్జి వేయడమే కాకుండా బ్రిడ్జి కింద సరైనటువంటి పని పని చేయకుండాగా అధికారులు పట్టించుకోవడం లేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పలుమార్లు ఫిర్యాదులు చేసినప్పటికీ మరమ్మతుల పనులు చేపట్టకపోవడంతో ప్రజలు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.తక్షణమే గుంతలను పూడ్చి రహదారిని మరమ్మతు చేసి ప్రజలకు సురక్షిత ప్రయాణ సౌకర్యం కల్పించాలని స్థానికులు అధికారులను కోరుతున్నారు.

# జిల్లా ప్రజలకు, పోలీసులకు తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు

**జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్**





**నారాయణపేట ప్రతినిధి జూన్ 02 ప్రజా జ్యోతి**
తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని నారాయణపేట జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ గారు జాతీయ జెండాను ఆవిష్కరించి ఘనంగా వేడుకలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్రం అనేక మంది మహనీయుల త్యాగాలు, ఉద్యమాల ఫలితంగా ఏర్పడిందని, రాష్ట్ర అభివృద్ధిలో శాంతిభద్రతలు కీలక పాత్ర పోషిస్తాయని అన్నారు. రాష్ట్ర ఆవిర్భావం తర్వాత అన్ని రంగాల్లో తెలంగాణ వేగంగా అభివృద్ధి చెందిందని, ముఖ్యంగా పోలీస్ శాఖలో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం, నూతన వాహనాలు, సౌకర్యాలతో తెలంగాణ పోలీస్ దేశంలోనే ఆదర్శంగా నిలిచిందని పేర్కొన్నారు.పోలీసులు తమ విధులను వృత్తి దైవంగా భావించి క్రమశిక్షణతో నిర్వహించాలని, సంఘ విద్రోహ శక్తుల పట్ల కఠినంగా వ్యవహరిస్తూనే సాధారణ ప్రజలకు భరోసా కల్పించాలని సూచించారు. ప్రజలందరికీ ఎలాంటి వివక్ష లేకుండా సమానమైన సేవలు అందిస్తూ పోలీస్ శాఖకు మంచి పేరు తీసుకురావాలని కోరారు.అనంతరం పోలీస్ అధికారులు, సిబ్బందికి మిఠాయిలు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ (డీఏఆర్) ఎం.డి. రియాజ్ హుల్ హక్, డీఎస్పీలు ఎన్. లింగయ్య, మహేష్, సీఐలు శివశంకర్, రామ్‌లాల్, సైదులు, ఆర్ఐ లు నరసింహ, విజయ్ భాస్కర్, ఎస్సైలు, పోలీస్ అధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# కొప్పునూర్ పాఠశాలలో తెలంగాణ ఆవిర్భావ వేడుకలు

**-ప్రీ-ప్రైమరీ తరగతులకు చిన్నారులను చేర్పించండి: హెచ్ఎం అనుకలి శివరాముడు**
**-నాలుగేళ్లు నిండిన చిన్నారులను పాఠశాలలో చేర్పించాలి**

**చిన్నంబావి, జూన్ 2 (ప్రజాజ్యోతి)**
తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని చిన్నంబావి మండల పరిధిలోని కొప్పునూర్ ప్రాథమిక పాఠశాలలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు అనుకలి శివరాముడు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి విద్యార్థులకు రాష్ట్ర ఆవిర్భావ చరిత్రను వివరించారు.తెలంగాణ రాష్ట్ర సాధన కోసం దశాబ్దాల పాటు సాగిన ఉద్యమాలు, విద్యార్థుల త్యాగాలు, ప్రజల ఆకాంక్షల ఫలితంగానే 2014 జూన్ 2న తెలంగాణ ప్రత్యేక రాష్ట్రంగా అవతరించిందని ఆయన పేర్కొన్నారు. 1956లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఏర్పడిన తరువాత తెలంగాణ ప్రాంత ప్రజలు ఎదుర్కొన్న సమస్యలు, 1969లో ప్రారంభమైన ఉద్యమం నుంచి ప్రత్యేక రాష్ట్ర సాధన వరకు జరిగిన పోరాటాలను విద్యార్థులకు వివరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రస్తుత విద్యా సంవత్సరంలో పాఠశాలలో ప్రీ-ప్రైమరీ తరగతులను ప్రారంభిస్తున్నామని, నాలుగేళ్లు నిండిన చిన్నారులను తప్పనిసరిగా పాఠశాలలో చేర్పించాలని తల్లిదండ్రులకు విజ్ఞప్తి చేశారు. చిన్నారులకు నాణ్యమైన విద్య, ఆటపాటలతో కూడిన అభ్యాస వాతావరణాన్ని అందించేందుకు ప్రత్యేక చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు.కార్యక్రమంలో ఉపాధ్యాయులు మధు, ఏఏపీసీ చైర్మన్ వద్దేమాన్ రామకృష్ణమ్మ, స్వీపర్ షెహజాది, అంగన్‌వాడీ ఆయా లక్ష్మీతో పాటు విద్యార్థులు పాల్గొన్నారు. తెలంగాణ గీతాలాపన, నినాదాలతో కార్యక్రమం ఉత్సాహభరితంగా సాగింది.



# కొప్పునూర్ ప్రభుత్వ ఎస్సీ బాలుర హాస్టల్లో జరిగిన తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం.

**చిన్నంబావి,జూన్ 2 (ప్రజా జ్యోతి)**
చిన్నంబావి మండల పరిధిలోని కొప్పునూర్ ప్రభుత్వ ఎస్సీ బాలుర హాస్టల్లో మంగళవారం ఉదయం తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా వసతిగృహ సంక్షేమ అధికారి రవీందర్ రెడ్డి జాతీయ పతాకం ఎగురవేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ- 1956 లో హైదరాబాద్ రాష్ట్రాన్ని రద్దు చేసి తెలంగాణను ఆంధ్ర రాష్ట్రంలో విలీనం చేసి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంగా ఏర్పాటు చేశారు.అయితే,ఆంధ్రప్రదేశ్ నుంచి వేర్పాటు కోసం ఆనాటినుంచే తెలంగాణ రైతుల నేతృత్వంలో ఉద్యమం మొదలై ఆ ఉద్యమం ఇంతింతగా పెరిగి పెద్దగై ఎన్నో దశబ్దాల సుదీర్ఘపోరాటంలో తెలంగాణ ప్రజల,ఉద్యోగ,నిరుద్యోగుల అలుపెరగని పోరాటం,నిరాహారదీక్షలు,వేలాది మంది అమరవీరుల త్యాగాల ఫలితంగా చివరికి సోనియమ్మ చల్లని దయ వలన 2014 జూన్ 2 న తెలంగాణ ప్రత్యేక రాష్ట్రంగా అవతరించింది.ఆ విజయానికి గుర్తుగానే ఆనాటినుంచి ప్రతి సంవత్సరం జూన్ 2 న



తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం జరుపుకుంటున్నాము.తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ఇప్పటివరకు జరిగిన అభివృద్ధి అంతంత మాత్రమే.ఇంకా తెలంగాణ ఆశించిన పూర్తి స్థాయిలో అభివృద్ధి చెందలేదు.ప్రజల ఆశలు అడియాశలుగానే మిగిలాయి.మిగిలిన పూర్తి అభివృద్ధి మన తెలంగాణ డైనమిక్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి ఆధ్వర్యంలో జరుగుతుందని ఆశిద్దాం అన్నారు.ఈ సందర్భంగా హాస్టల్ విద్యార్థులకు,వారి తల్లితండ్రులకు,గ్రామ ప్రజానీకానికి,నిరంతరం ప్రజా శ్రేయస్సే ధ్యేయంగా పనిచేస్తున్న మీడియా మిత్రులకు తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో హాస్టల్ వర్కర్స్ నరేష్,గోవిందు తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల సంక్షేమమే మా బాధ్యత

## -ఎస్. రాజేందర్ రెడ్డి



**నారాయణపేట ప్రతినిధి జూన్ 02 (ప్రజా జ్యోతి)**

జిల్లా కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మంగళవారం జిల్లా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో బి.ఆర్.ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే ఎస్. రాజేందర్ రెడ్డి ఆధ్వర్యంలో జర్నలిస్టులకు ఇన్సూరెన్స్ పత్రాల పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సమాజ హితం కోసం నిరంతరం శ్రమిస్తున్న జర్నలిస్టుల సంక్షేమం కోసం తమ పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని తెలిపారు. జర్నలిస్టులకు, వారి కుటుంబాలకు భరోసా కల్పించాలనే ఉద్దేశంతోనే ప్రతి ఏటా ఇన్సూరెన్స్ రెన్యూవల్ చేయిస్తున్నామని ఆయన పేర్కొన్నారు.

మానవతా దృక్పథంతో ఆదుకున్న అపద్బాంధవుడు:

ఈ కార్యక్రమంలో జర్నలిస్టుల ప్రతినిధులు మాట్లాడుతూ, ఎస్. రాజేందర్ రెడ్డి కేవలం ఒక నాయకుడిగానే కాకుండా, తమ కష్టాల్లో తోడుగా నిలిచే వ్యక్తిగా ఆదుకుంటున్నారని కొనియాడారు. ప్రత్యేకించి 2017లో రోడ్డు ప్రమాదానికి గురైనప్పుడు, తమ కుటుంబానికి అండగా నిలిచి, ఆసుపత్రి ఖర్చులను భరించి ప్రాణదానం చేసిన రాజేందర్ రెడ్డి ని ఒక 'అపద్బాంధవుడు'గా అభివర్ణించారు. ఆ సమయంలో ఆయన చూపిన మానవత్వం తమ కుటుంబానికి ఎప్పటికీ రుణపడి ఉంటుందని జర్నలిస్టులు ఉద్వేగంతో తెలిపారు.

జర్నలిస్టుల సంక్షేమానికి భరోసా:

రాజేందర్ రెడ్డి నాయకత్వంలో జర్నలిస్టులకు గౌరవం లభిస్తోందని, గతంలో ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో కూడా ఇళ్ల స్థలాల కోసం ఆయన తీసుకున్న చొరవను జర్నలిస్టులు గుర్తు చేశారు. భవిష్యత్తులో కూడా ఆయన నాయకత్వంలో జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు మరియు గృహవసతి కల్పన సాధ్యమవుతుందనే పూర్తి నమ్మకాన్ని వారు వ్యక్తం చేశారు. జర్నలిస్టులందరూ కలిసికట్టుగా ఉంటేనే తమ సమస్యలను సాధించుకోగలమని, వృత్తి ధర్మాన్ని పాటిస్తూనే సంఘటితంగా ఉండాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రవీణ్ శ్యామ్, ప్రతాప్ రెడ్డి , సాగర్ , సుదర్శన్ రెడ్డి , కౌన్సిలర్ లు భరత్ కుమార్, కాకర్ల నారాయణమ్మ తదితర నాయకులు, జర్నలిస్టులు పాల్గొన్నారు.

## తెలంగాణ అవతరణ దినోత్సవ వేడుకలు నిర్వహించిన పెద్దపల్లి గ్రామ సర్పంచ్





**మల్దకల్ జూన్ 02(ప్రజా జ్యోతి):**

మల్దకల్ మండలం పెద్దపల్లి గ్రామపంచాయతీ కార్యాలయంలో తెలంగాణ అవతరణ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ అల్వాల శిరీష రాజశేఖర్ రెడ్డి గ్రామస్థులతో కలిసి జాతీయ జెండాను ఆవిష్కరించి రాష్ట్ర ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం సర్పంచ్ శిరీష రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ, ప్రతి సంవత్సరం జూన్ 2న తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని రాష్ట్ర వ్యాప్తంగా ఘనంగా నిర్వహించుకుంటామని తెలిపారు. దశాబ్దాల సుదీర్ఘ పోరాటాలు, అమరవీరుల త్యాగాల ఫలితంగా 2014 జూన్ 2న తెలంగాణ భారతదేశ 29వ రాష్ట్రంగా అవతరించిందని పేర్కొన్నారు. ఈ చారిత్రక దినం తెలంగాణ ప్రజల ఆకాంక్షలకు, స్వయం పాలనకు ప్రతీకగా నిలిచిందన్నారు. ఈ సందర్భంగా గ్రామపంచాయతీ సిబ్బందికి డ్రెస్ కోడ్ కిట్లను పంపిణీ చేశారు. అలాగే గ్రామస్థులు తమ ఇంటి పరిసరాల్లో సేంద్రీయ పద్ధతిలో కూరగాయలు పండించేందుకు ప్రోత్సహిస్తూ కూరగాయల విత్తనాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి, ఉప సర్పంచ్, వార్డు సభ్యులు, ఉపాధ్యాయులు, అంగన్వాడీ టీచర్లు, ఆశా వర్కర్లు, గ్రామస్థులు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపిన ఎంఈఓ జి.సురేష్



**మల్దకల్ జూన్ 02(ప్రజా జ్యోతి):**

తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని మల్దకల్ మండల విద్యాశాఖ అధికారి జి.సురేష్ మండల వనరుల కేంద్రం మల్దకల్‌తో పాటు పీఎం శ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, మల్దకల్‌లో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి మండల ప్రజలకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, అనేక మంది అమరవీరుల త్యాగాల ఫలితంగానే తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించిందని పేర్కొన్నారు. రాష్ట్ర ఏర్పాటు అనంతరం విద్య, వ్యవసాయం, వైద్యం, మౌలిక సదుపాయాలు తదితర రంగాల్లో తెలంగాణ విశేష అభివృద్ధిని సాధించిందని అన్నారు. విద్యార్థులు తెలంగాణ చరిత్ర, సంస్కృతి, సంప్రదాయాలను తెలుసుకుని రాష్ట్ర అభివృద్ధిలో భాగస్వాములు కావాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ప్రభుత్వ పాఠశాలలే విద్యార్థుల భవిష్యత్తుకు బలమైన పునాదిగా నిలుస్తాయని, తమ పిల్లల సర్వతోముఖాభివృద్ధి కోసం తల్లిదండ్రులు ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించాలని విజ్ఞప్తి చేశారు. ఈ విద్యా సంవత్సరం నుంచి ఎంపీపీఎస్ మల్దకల్, బిజ్వారం, మద్దెలబండ, పాల్వాయి పాఠశాలల్లో ప్రీ-ప్రైమరీ (నర్సరీ, ఎల్‌కేజీ, యూకేజీ) తరగతులను ప్రారంభించనున్నట్లు తెలిపారు. తెలంగాణ రాష్ట్రం మరింత ప్రగతి సాధించి దేశానికి ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షిస్తూ, మండల ప్రజలు, విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యాశాఖ సిబ్బందికి తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.



## తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న కౌన్సిలర్లు



**గద్వాల జూన్ 02(ప్రజా జ్యోతి)**

:జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని గద్వాల పట్టణం 20,21 వార్డులకు సంబంధించిన అంగన్వాడీ కేంద్రంలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా అంగన్వాడీ టీచర్ల ఆహ్వానం మేరకు కౌన్సిలర్లు పులిపాటి వెంకటేష్, టీ.నర్సింహులు పాల్గొని జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా అంగన్వాడీ టీచర్లు, చిన్నారులు, వార్డు ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేశారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం పోరాడిన అమరుల త్యాగాలను స్మరించుకుంటూ రాష్ట్ర అభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ సిబ్బంది, చిన్నారులు, తల్లిదండ్రులు, వార్డు ప్రజలు పాల్గొన్నారు.

## మల్దకల్ మండల కేంద్రంలో ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**మల్దకల్ జూన్ 02(ప్రజా జ్యోతి):**

మల్దకల్ మండల కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. గద్వాల నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జి బాస్ హనుమంతు నాయుడు ఆదేశాల మేరకు మండల నాయకులు బీఆర్ఎస్ పార్టీ జెండాను ఆవిష్కరించి తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని జరుపుకున్నారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర సాధన కోసం పోరాడిన అమరుల త్యాగాలను స్మరించుకుంటూ రాష్ట్ర అభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని నాయకులు పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన అనంతరం అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకుడు శేఖర్ నాయుడు, పెద్దొడ్డి రంగప్ప గౌడ్, వెంకట్రాములు, ఏల్కూర్ నాగరాజు, ఇద్దుం గోవింద్, రమేష్, మల్లెందొడ్డి శేఖర్, నర్సింహులు, వీరేష్, రాజు, నరసింహులు తదితరులు పాల్గొన్నారు. అలాగే మల్దకల్ మండల పరిధిలోని వివిధ గ్రామాల నాయకులు, పార్టీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరై తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను విజయవంతం చేశారు.

## తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**నర్వ జూన్ 2 ప్రజా జ్యోతి**

నారాయణపేట జిల్లా నర్వ మండల కేంద్రంలో టిఆర్ఎస్ నాయకుల ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు, ఈ సందర్భంగా నర్వ మండల కేంద్రంలోని చౌరస్తాలో జెండాను ఆవిష్కరించారు, ఈ సందర్భంగా, ఉద్యమకారులను ఫ్యాల్వాలతో సన్మానించారు, ఈ కార్యక్రమంలో, మండల టిఆర్ఎస్ నాయకులు, మహేశ్వర్ రెడ్డి, లక్ష్మణ, శ్రీనివాసరెడ్డి, దండు అయ్యప్ప, శ్రీకాంత్ రెడ్డి, కావలి కృష్ణ, ఆయా గ్రామాల టిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు, ఇదే విధంగా మండలంలోని ఆ గ్రామాలలో టిఆర్ఎస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు, చాక్లెట్లు స్వీట్లు పంచిపెట్టారు,



# తెలంగాణ రాష్ట్ర సాధనలో జయశంకర్-కేసీఆర్ పాత్ర చిరస్మరణీయం

**- జయశంకర్ స్ఫూర్తితో తెలంగాణ అభివృద్ధికి కృషి చేద్దాం**
**- మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి**

**వనపర్తి, జూన్ 2 (ప్రజాజ్యోతి):**
తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జిల్లా పార్టీ కార్యాలయంలో మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి తెలంగాణ పితామహుడు ప్రొఫెసర్ జయశంకర్ విగ్రహానికి నివాళులర్పించి జాతీయ పతాకం, పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ప్రొఫెసర్ జయశంకర్ జీవితాంతం కృషి చేశారని, ఆయన ఆశయాలే తెలంగాణ ఉద్యమానికి దిక్సూచిగా నిలిచాయని అన్నారు. కేసీఆర్ 14 ఏళ్ల పాటు అహింసా మార్గంలో ఉద్యమాన్ని నడిపి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించి ప్రజల్లో నెలకొన్న నిరాశ, నిస్పృహలను తొలగించిన మహానాయకుడని కొనియాడారు. జయశంకర్ రచనలు కేసీఆర్‌కు స్ఫూర్తినిచ్చాయని, రాష్ట్ర సాధన అనంతరం తొమ్మిదేళ్ల పాటు సుపరిపాలన అందించారని పేర్కొన్నారు. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం రైతులు, మహిళలు, నిరుద్యోగులకు ఇచ్చిన పలు హామీల అమలులో విఫలమైందని విమర్శించారు.



ప్రజల్లో కాంగ్రెస్ పాలనపై అసంతృప్తి పెరుగుతోందని, భవిష్యత్తులో ప్రజలు తగిన తీర్పు ఇస్తారని అన్నారు. జయశంకర్ ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని తెలంగాణ అభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## తెలంగాణ సాధనలో కాంగ్రెస్ పాత్ర చిరస్మరణీయం

**- మహబూబ్‌నగర్ కాంగ్రెస్ కార్యాలయంలో ఘనంగా ఆవిర్భావ దినోత్సవ వేడుకలు**



**మహబూబ్‌నగర్, జూన్ 2 ( ప్రజా జ్యోతి బ్యూరో )**
మహబూబ్‌నగర్ నగరంలోని జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డీసీసీ అధ్యక్షుడు సంజీవ్ ముదిరాజ్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర మంత్రి జూపల్లి కృష్ణారావు, దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి, జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో కాంగ్రెస్ పార్టీ పోషించిన కీలక పాత్రను వారు గుర్తు చేస్తూ పార్టీ కార్యకర్తలకు అభినందనలు తెలిపారు. మాజీ మున్సిపల్ చైర్మన్ ఆనంద్ కుమార్ గౌడ్‌తో పాటు పలువురు ప్రజాప్రతినిధులు, పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు కార్యక్రమంలో పాల్గొన్నారు. తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి, ప్రజా సంక్షేమం కోసం కాంగ్రెస్ పార్టీ కట్టుబడి పనిచేస్తుందని నాయకులు పేర్కొన్నారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ బెక్కరి అనిత మధుసూదన్ రెడ్డి, వైస్ చైర్మన్ పెద్ద విజయ్ కుమార్, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ షబ్బీర్ రెహ్మాద్, కార్పొరేటర్లు ఉమర్ కొత్వాల్, ప్రవీణ్ టెన్ని, రామస్వామి తదితరులు పాల్గొని తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని ఉత్సాహంగా జరుపుకున్నారు

## సడక్ కృష్ణయ్య భౌతికకాయానికి పూలమాలలు వేసిన సర్పంచ్ చిట్టెమ్మ సురేందర్ గౌడ్

**కొల్లాపూర్ జూన్ 2 ప్రజా జ్యోతి**
పెంట్లవెల్లి మండల గ్రామ పంచాయతీలో పారిశుధ్య కార్మికుడు గా పనిచేసిన సడక్ కృష్ణయ్య ఆకస్మిక మరణించారు, విషయం తెలుసుకున్న గ్రామ సర్పంచ్ మరిపాకుల చిట్టెమ్మ సురేందర్ గౌడ్ చనిపోయిన విషయాన్ని తెలుసుకొని వారి ఇంటికి వెళ్లి. బాధితునీకుటుంబ సభ్యులకు 10,000 ఆర్థిక సాయం అందజేశారు, గతంలో గ్రామపంచాయతీలో పారిశుధ్య కార్మికుడిగా పనిచేసిన సడక్ కృష్ణయ్య ఆకస్మిక మరణించారు మరణించిన విషయం తెలుసుకున్న సర్పంచ్ చిట్టెమ్మ సురేందర్ గౌడ్ సడక్ కృష్ణయ్య భౌతిక కాయానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయం 10,000 అందించినారు,
అనంతరం అక్కడినుండి తెలంగాణ ఆయుర్భావ దినోత్సవ వేడుకలను గ్రామపంచాయతీ ఆవరణలో జెండా ఎగురవేసి తెలంగాణ వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించిన గ్రామ సర్పంచ్, మాట్లాడుతూ. తెలంగాణ ప్రజల మీద దశబ్దాల పాటు సాగిన అణిచివేత పై పోరాడి అనేక అవంతరాలను అధిగమించి శాంతియుతమైన పార్లమెంటరీ పతంలో ప్రజాస్వామ్యం కొట్లాడి స్వరాష్ట్రాన్ని సాధించుకున్నామని జూన్ 2 మంగళవారం రోజు గ్రామపంచాయతీ ఆవరణలో అంగరంగ వైభవంగా వేడుకలు నిర్వహించిన బిఆర్ఎస్ పార్టీ నేతలు.కార్యక్రమంలో.మాజీ సర్పంచ్





హెచ్ రాజేష్. సీనియర్ నాయకులు సురేందర్ గౌడ్. గ్రామ పంచాయతీ కార్యదర్శి. భాస్కర్, వార్డు నెంబర్స్ గోవురాజు, ఖలీల్, కొత్తపేట కురుమూర్తి, శశి నాయుడు,తుపాకుల సురేష్, నాయకులు తదితరులు ఉన్నారు.

## ఇటిక్యాల ఎస్ఐ కె.రవి కి ఉత్తమ అవార్డు



**అలంపూర్ డివిజన్ (ప్రజా జ్యోతి) జూన్ 02:**
తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకల సందర్భంగా గద్వాల జిల్లా కేంద్రంలో మంగళవారం నిర్వహించిన జిల్లా స్థాయి కార్యక్రమంలో ఇటిక్యాల ఎస్ఐ కె.రవి కి ఉత్తమ సబ్ ఇన్‌స్పెక్టర్ అవార్డు ప్రదానం చేశారు.తెలంగాణ రాష్ట్ర సలహాదారులు,ఢిల్లీ ప్రతినిధి అధికారి,మహబూబ్నగర్ మాజీ ఎంపీ జితేందర్ రెడ్డి, జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్,జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు సమక్షంలో ఈ అవార్డును అందజేశారు.విధి నిర్వహణలో నిబద్ధత, ప్రజలకు అందించిన సేవలు,శాంతిభద్రతల పరిరక్షణలో చూపిన చొరవ,నేర నియంత్రణలో సాధించిన ఫలితాలను గుర్తిస్తూ ఎస్ఐ కే.రవి ని ఈ పురస్కారానికి ఎంపిక చేసినట్లు అధికారులు తెలిపారు.అవార్డు అందుకున్న సందర్భంగా ఎస్ఐ కె.రవి మాట్లాడుతూ,తనపై ఉంచిన నమ్మకానికి ఉన్నతాధికారులకు కృతజ్ఞతలు తెలిపారు.ప్రజల సహకారంతో మరింత సమర్థవంతంగా విధులు నిర్వహిస్తానని పేర్కొన్నారు.ఈ సందర్భంగా పోలీసు శాఖ అధికారులు,సిబ్బంది,ప్రజాప్రతినిధులు మరియు స్థానిక ప్రజలు ఎస్ఐ కె.రవికి అభినందనలు తెలియజేశారు.

# సేవలకు రాష్ట్ర స్థాయి గుర్తింపు

**- సేవా పతకానికి ఎంపికైన కొస్గి సీఐ ఆవుల సైదులు**

నారాయణపేట, జూన్ 2 ( ప్రజా జ్యోతి బ్యూరో ): తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన సేవా పతకాల జాబితాలో నారాయణపేట జిల్లా కొస్గి సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ఆవుల సైదులు ఎంపిక కావడం జిల్లాలో ఆనందాన్ని నింపింది. పోలీసు శాఖలో ఆయన అందించిన విశిష్ట సేవలు, కర్తవ్యనిష్ఠ, ప్రజలకు చేరువగా పనిచేసిన తీరుకు గుర్తింపుగా ఈ ప్రతిష్ఠాత్మక సేవా పతకం లభించింది. కొస్గి సర్కిల్ పరిధిలో శాంతిభద్రతల పరిరక్షణ, నేరాల నియంత్రణ, ప్రజా సమస్యల పరిష్కారంలో సమర్థవంతంగా వ్యవహరిస్తూ ప్రజల విశ్వాసాన్ని పొందిన అధికారిగా ఆవుల సైదులు ప్రత్యేక గుర్తింపు పొందారు. గ్రామీణ ప్రాంతాల్లో పోలీసు-ప్రజా సంబంధాలను బలోపేతం చేయడం, మహిళల భద్రతపై ప్రత్యేక చర్యలు చేపట్టడం, సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం, రోడ్డు భద్రతపై ప్రజల్లో చైతన్యం కల్పించడం వంటి కార్యక్రమాల్లో ఆయన చొరవ ప్రశంసలు అందుకుంది. ఎన్నికలు, పండుగలు, ప్రత్యేక సందర్భాల్లో శాంతిభద్రతల పరిరక్షణకు సమర్థవంతమైన వ్యూహాలతో ముందుకు సాగుతూ తన నాయకత్వ ప్రతిభను చాటుకున్నారు. ప్రజలకు అందుబాటులో ఉండే అధికారిగా పేరు తెచ్చుకున్న ఆయనకు రాష్ట్ర ప్రభుత్వం సేవా పతకం ప్రకటించడం పట్ల జిల్లా వ్యాప్తంగా హర్షం వ్యక్తమవుతోంది. ఈ సందర్భంగా ఆవుల సైదులు మాట్లాడుతూ, తనను ఈ ప్రతిష్టాత్మక పురస్కారానికి ఎంపిక చేయడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. తనపై విశ్వాసం ఉంచి ప్రోత్సహించిన రాష్ట్ర పోలీసు శాఖ ఉన్నతాధికారులు, జిల్లా ఎస్పీ, పోలీసు అధికారులకు, సహచర సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు. ప్రజల సహకారం, పోలీసు సిబ్బంది సమిష్టి కృషి వల్లే ఈ గుర్తింపు లభించిందని పేర్కొన్నారు. భవిష్యత్తులో కూడా మరింత అంకితభావంతో పనిచేస్తూ ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు కృషి చేస్తానని తెలిపారు.




## జెడ్పీ కార్యాలయంలో జాతీయ పతకాన్ని ఆవిష్కరించిన కలెక్టర్

నారాయణపేట ప్రతినిధి జూన్ 02 ప్రజా జ్యోతి
తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని మంగళవారం జిల్లా కలెక్టర్ సీ హెచ్ ప్రియాంక జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ కార్యాలయ ఆవరణలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ జిల్లా ప్రజలందరికీ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ సీ ఈ వో శ్రీనివాస్ రావు, కార్యాలయ ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు



## శాంతినగర్‌లో అమరవీరులకు ఘన నివాళులు

వడ్డేపల్లి జూన్ 02(ప్రజా జ్యోతి):తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ప్రాణాలు అర్పించిన అమరవీరులకు మంగళవారం శాంతినగర్‌లోని అమరవీరుల స్థూపం వద్ద ఘనంగా నివాళులు అర్పించారు.తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా అధ్యక్షుడు గార్లపాడు భూషణం ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు సూరిబాబు దండోరా,సీనియర్ నాయకుడు రేపల్లె లాజర్, ఉపాధ్యక్షుడు బాబు దేవేందర్ తదితరులు పాల్గొని అమరవీరుల స్థూపానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ కార్యక్రమంలో ఫోరం నాయకులు,కార్యకర్తలు,స్థానిక ఉద్యమకారులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమరవీరులకు ఘనంగా నివాళు లర్పించారు.



# అమరుల త్యాగఫలం - తెలంగాణ రాష్ట్రం. వారి ఆశయాల సాధనే మన లక్ష్యం.

## గ్రామ సర్పంచ్. కే సంగీత

**నారాయణపేట ప్రతినిధి జూన్ 02 (ప్రజా జ్యోతి)**
నారాయణపేట జిల్లాలోని ఉన్నత పాఠశాల జాజాపూర్ లో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహించడం జరిగింది గ్రామ సర్పంచ్ కుమారి సంగీత మరియుపాఠశాల ప్రధానోపాధ్యాయులు భారతి జాతీయ జెండా ఎగరవేయడం జరిగింది ఈ కార్యక్రమంలో మాట్లాడుతూ
దశాబ్దాలుగా (1969 నుండి 2014వరకు) వివిధ దశలలో సాగిన తెలంగాణ ఉద్యమంలో వందలాది మంది ఆత్మహత్యలు చేసుకొన్నారు. ప్రత్యేక తెలంగాణ అంశంపై 2010లో శ్రీకృష్ణ కమిటీ ఏర్పాటై ఆరు ప్రతిపాదనలు చేసింది. ఆ ప్రతిపాదనలతో 2013, జూలై 30న ప్రత్యేక తెలంగాణ కొరకు కాంగ్రెస్ వర్కింగ్ కమిటి తీర్మానం చేయగా, 2013 అక్టోబరు 3న కేంద్ర మంత్రిమండలి ఆమోదం లభించగా... 2014, ఫిబ్రవరి 18న తెలంగాణ ఏర్పాటు బిల్లుకు భారతీయ జనతా పార్టీ మద్దతుతో లోకసభలో, ఫిబ్రవరి 20న రాజ్యసభ ఆమోదం పొందింది. 2014లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విభజనను ఆదేశిస్తూ, కాంగ్రెస్ ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టం, 2014 (ఆంధ్రప్రదేశ్ విభజన బిల్లు, లేదా తెలంగాణ బిల్లు) ను ప్రవేశపెట్టింది. 2014




మార్చి 1న బిల్లుపై రాష్ట్రపతి ఆమోదం లభించగా, 2014 జూన్ 2వ తేదీన దేశంలో 29వ రాష్ట్రంగా నూతనంగా అవతరించింది.
ఈ కార్యక్రమంలో మధుసూదన్ రావు భాను ప్రకాష్ లక్ష్మణ్ మంగళ నిర్మల శశిరేఖ ప్రతాప్ నరసింహ రఘురాం రెడ్డి శిరీష శ్రీదేవి సంగీత అశోక్ పాల్గొన్నారు

## బాపన్ పల్లి గ్రామంలో ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం

**నారాయణపేట ప్రతినిధి జూన్ 02 (ప్రజా జ్యోతి)**
తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఈరోజు బాపన్ పల్లి గ్రామ పంచాయతీ లో గ్రామ సర్పంచ్. టీ ఆర్ యస్ జిల్లా అధ్యక్షులు గవి నో ళ్ల శ్రీనివాస్ గారు జాతీయ జెండా ఆవిష్కరణ చేశారు, ఈ సందర్భంగా తెలంగాణ అమర వీరుల త్యాగలను స్మరించి కొనియాడారు, తెలంగాణ ఏర్పాటు తోనే కొంత అభివృద్ధి జరిగింది ఇంకా అమరుల ఆశయాల కోసం పని చెయ్యాలి అని చెప్పారు, ఆరోజు ఉద్యమం లో ఉద్యమ నాయకుల ఆదేశాలు పాటించి అన్ని కార్యక్రమం లల్లో పాల్గొన్న ము అన్నారు, బాప న్ పల్లి గ్రామ యువత ప్రజలు మహిళలు కూడా తెలంగాణ ఉద్యమం లో పెద్ద ఎత్తున పాల్గొన్నారు అని గుర్తు చేసారు, ఆరోజు ఉద్యమ వ్యాప్తి లో బాగాంగా బాప న్ పల్లి గ్రామం లో కల్వకుంట్ల కవిత అక్క ఆధ్వర్యంలో పెద్దఎత్తున బతుకమ్మ సంబరాలు నిర్వహించడం జరిగింది, ఈరోజు కోస్గి చంద్రబాబు, రేవంత్ రెడ్డి సభ లను అడ్డుకొని రాళ్లు వేసిన సంఘటన ను గుర్తు



చేసుకున్నారు, ఆరోజు కోస్గి పోలీస్ స్టేషన్ కు అరెస్ట్ చేసి తీసుకొని వెళ్ళినారు రాళ్లు వేసినందుకు అని ఈ సందర్భంగా గుర్తు చేసుకొన్నారు ఆనాటి ఉద్యమ విషయాలు గవి నో ళ్ల శ్రీనివాస్... అనంతరం గ్రామం లో గ్రామ సభ నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమం లో మాజి ఎంపీటీసీ చంద్రశేఖర్, పరమాత్మ, గావినోళ్ల జనార్దన్, వార్డ్ సభ్యులు మెట్టు నర్సింహా, శివకుమార్, పంచాయతీ కార్యదర్శి బిందురాణి మిగిలిన వార్డ్ సభ్యులు ప్రజలు పాల్గొన్నారు

## తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించిన మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి



**కొల్లాపూర్ జూన్ 2 ప్రజా జ్యోతి**
ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో తెలంగాణ రాష్ట్రం విచ్చిన్నవైపుతుందని మారాష్ట్రం మాకు కావాలి అని ఒక మహోన్నత ఉద్యమం చేసి 2001 డిసెంబర్ 9న కెసిఆర్ ఆమరణ నిరాహార దీక్షకు పూనుకోవడం అప్పుడు మారాష్ట్రం మాకు కావాలని విద్యార్థులు సబ్బండ వర్గాలు, ప్రజాసంఘాల నాయకులు ఉద్యోగస్తులు ఆర్టీసీ కార్మికులు అందరూ ముందుకు వచ్చి కెసిఆర్ కు మద్దతు పలుకుతూ సకల జనుల సమ్మె కు మద్దతు పలుకుతూ ముఖ్యంగా నిరుద్యోగ యువతీ యువకులు కెసిఆర్కి ఆయన చేస్తున్న ఉద్యమానికి ఎన్నంటు ఉంటూ. హైదరాబాదు నగరాన్ని ఒక మహా ఉద్యమంగా మార్చిన చరిత్ర నిరుద్యోగ యువతకు ఉన్నందుకు సంతోషం వ్యక్తం చేస్తూ వాళ్లు 1200 మంది ఆత్మ బలిదానం చేసుకుంటే, కెసిఆర్ గారి సంకల్పంతో నిరుద్యోగ యువకుల ఆత్మహత్యలతో అట్టుడికిన హైదరాబాదు నగరాన్ని చూసి చలించిపోయి, కాంగ్రెస్ పార్టీ అధినేత్రి సోనియా గాంధీ 2014 జూన్ రెండవ తేదీన తెలంగాణ రాష్ట్రం ఇవ్వడం, కెసిఆర్ లేకపోతే రాష్ట్రం వచ్చేది కాదు ఈ మాట వాస్తవం ఆయన ఉద్యమ స్ఫూర్తి తెలంగాణకు నిదర్శనం. ప్రతి తెలంగాణ బిడ్డ ఆత్మగౌరవంతో బ్రతకడానికి తెలంగాణ రాష్ట్రం తెచ్చిన రణధీరుడు కేసీఆర్ అని కొల్లాపూర్ మాజీ శాసనసభ్యులు బీరం హర్షవర్ధన్ రెడ్డి తెలిపారు. కొల్లాపూర్ భారత రాష్ట్ర సమితి పార్టీ ఆఫీస్ నందు కార్యకర్తలతో కలిసి మువ్వన్నెల జెండా హర్షవర్ధన్ రెడ్డి ఎగరవేశారు. కార్యక్రమంలో . బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు పట్టణ ముఖ్య నాయకులు పార్టీ శ్రేయోభిలాషులు కార్యకర్తలు అత్యధిక సంఖ్యలో పాల్గొన్నందుకు వారికి పేరుపేరునా తెలంగాణ ఉద్యమాభి వందనాలు అని మాజీ ఎమ్మెల్యే హర్షవర్ధన్ రెడ్డి తెలిపారు.

# నర్వలో ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**నర్వ జూన్ 2 ప్రజా జ్యోతి**
నారాయణపేట జిల్లా నర్వ మండలంలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంతో పాటు వివిధ గ్రామాల్లో ప్రభుత్వ కార్యాలయాలు, గ్రామపంచాయతీలు, విద్యాసంస్థలు మరియు ప్రజా సంస్థల వద్ద జాతీయ జెండాను ఆవిష్కరించి తెలంగాణ అమరవీరులకు నివాళులర్పించారు. ఈ సందర్భంగా వివిధ రాజకీయ పార్టీల నాయకులు, ప్రజాప్రతినిధులు, అధికారులు జెండా ఆవిష్కరణ కార్యక్రమాల్లో పాల్గొని తెలంగాణ రాష్ట్ర సాధన కోసం పోరాడిన అమరవీరుల త్యాగాలను స్మరించుకున్నారు. రాష్ట్ర అభివృద్ధి, ప్రజా సంక్షేమం కోసం అందరూ కలిసి పనిచేయాలని పిలుపునిచ్చారు. మండలంలోని గ్రామాల్లో కూడా గ్రామ పెద్దలు, ప్రజాప్రతినిధులు, అధికారులు, యువకులు మరియు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని ఉత్సాహంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా పంచాయితీ వద్ద తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ జాతీయ పతాకాన్ని ఉప సర్పంచ్ దండు అజయ్ ఆధ్వర్యంలో ఆవిష్కరించారు,తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబించే కార్యక్రమాలు నిర్వహించి రాష్ట్ర అభివృద్ధికి తమ వంతు సహకారం



అందించాలని ప్రతిజ్ఞ చేశారు. ఇదే విధంగా గ్రామాలలో పర్యావరణ కాలుష్యాన్ని నివారించే విధంగా ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు, ఈ కార్యక్రమాల్లో వివిధ శాఖల అధికారులు, ఎంపీడీవో శ్రీనివాసులు, ప్రత్యేక అధికారి సుదర్శన్, బుచ్చిరెడ్డి, గ్రామ పంచాయితీల సిబ్బంది, సిబ్బంది, రాజకీయ పార్టీల నాయకులు, ప్రజాప్రతినిధులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

## ప్లాస్టిక్ నిర్మూలన పోస్టర్ ఆవిష్కరణ

నారాయణపేట ప్రతినిధి జూన్ 02 (ప్రజా జ్యోతి)
నారాయణపేట సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నిర్మూలన అవగాహన పోస్టర్ను మంగళవారం జిల్లా కలెక్టర్ సిహెచ్ ప్రియాంక మంగళవారం కలెక్టరేట్లో ఆవిష్కరించారు. ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా దీన్ని రూపొందించారు. ప్లాస్టిక్ రహిత అడవులు, పర్యాటక ప్రాంతాల కోసం ప్రత్యేక చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. ప్లాస్టిక్ వాడకం వల్ల అనేక అనర్థాలు జరుగుతాయని కలెక్టర్ వివరించారు. ప్రతి ఒక్కరూ ప్లాస్టిక్ రహిత నగరాలుగా మార్చాలని బట్ట సంచులు కాగితపు సంచులలో వస్తువులు తీసుకెళ్లాలని సూచించారు. ఈకార్యక్రమంలో ఎస్ఆర్వో కమాలుద్దీన్, పద్మారావు, సంతోష్ తదితరులు పాల్గొన్నారు..



## తెలంగాణ ఉద్యమకారులకు న్యాయం చేయాలి

### - కాంగ్రెస్ ప్రభుత్వం హామీలు అమలు చేయాలని ఉద్యమకారుల డిమాండ్



**అడ్డాకుల, జూన్ 2 ( ప్రజా జ్యోతి ) :** తెలంగాణ ఉద్యమకారులను రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా గుర్తించి, వారికి సరైన న్యాయం జరిగేలా తక్షణ చర్యలు తీసుకోవాలని ఉద్యమకారులు డిమాండ్ చేశారు. అడ్డాకుల మండల కేంద్రంలో తెలంగాణ ఉద్యమకారుడు మంగలి రవి మంగళవారం మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే ఉద్యమకారులకు న్యాయం చేస్తామని హామీ ఇచ్చిందని, కానీ ప్రభుత్వం ఏర్పడి రెండున్నర సంవత్సరాలు గడుస్తున్నా ఇప్పటివరకు ఎలాంటి చర్యలు కనిపించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం పోరాడిన వేలాది మంది ఉద్యమకారులు ఇప్పటికీ గుర్తింపుకు నోచుకోకపోవడం బాధాకరమన్నారు. ముఖ్యంగా అమరుల కుటుంబాలను పూర్తిస్థాయిలో గుర్తించకపోవడం విడ్డూరంగా ఉందని విమర్శించారు. ఉద్యమ సమయంలో జైలుకు వెళ్లిన వారు, ఎఫ్ఐఆర్లు నమోదైన వారు, నిర్బంధాలకు గురైన వారు, వివిధ దశల్లో పోరాటాలు నిర్వహించిన వారిని ప్రభుత్వం గుర్తించి వారికి తగిన గౌరవం, సహాయం అందించాలని కోరారు. ప్రజా ప్రభుత్వం కాలయాపన చేయకుండా వెంటనే ఉద్యమకారుల సమస్యలను పరిష్కరించి, వారికి గుర్తింపు కల్పించే చర్యలు చేపట్టాలని తెలంగాణ ఉద్యమకారులు విజ్ఞప్తి చేశారు.

# మహబూబ్‌నగర్ అభివృద్ధి పనులు ఎందుకు నిలిచిపోయాయి..?





**– సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రి, టూరిజం ప్రాజెక్టులు వెంటనే పూర్తి చేయాలని మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ డిమాండ్**

**మహబూబ్‌నగర్, జూన్ 2 ( ప్రజా జ్యోతి బ్యూరో ) :**
మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలో నిర్మాణం పూర్తికి చేరుకున్న వెయ్యి పడకల సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రి, టూరిజం ప్లాజా పనులను మాజీ మంత్రి విరసనోల్ల శ్రీనివాస్ గౌడ్ మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన అధికారుల తీరుపై అసంతృప్తి వ్యక్తం చేస్తూ, ప్రజలకు ఉపయోగపడే కీలక ప్రాజెక్టులను వెంటనే పూర్తి చేసి అందుబాటులోకి తేవాలని డిమాండ్ చేశారు. మహబూబ్‌నగర్‌కు తొలి మెడికల్ కాలేజీని తీసుకువచ్చిన ఘనత తమ ప్రభుత్వానిదేనని పేర్కొన్న ఆయన, పాత ఆస్పత్రి భవనాల్లో కొత్త నిర్మాణాలు చేపట్టి వైద్య వసతులను మెరుగుపరిచామని తెలిపారు. జిల్లాలో కాన్సర్, గుండె, కాలేయ సంబంధిత వ్యాధులతో పేద ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని గుర్తించి, ముఖ్యమంత్రి కేసీఆర్‌ను ఒప్పించి వెయ్యి పడకల సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రిని మంజూరు చేయించామని చెప్పారు. ఆస్పత్రి భవన నిర్మాణ పనులు దాదాపు పూర్తి చేసి రంగులు వేసే దశ వరకు తీసుకువచ్చామని, ఎన్నికల కోడ్ కారణంగా కొన్ని విభాగాలు ఆలస్యమయ్యాయని తెలిపారు. రూ.500 కోట్లతో అవసరమైన వైద్య పరికరాలు కొనుగోలు చేసి సేవలు ప్రారంభిస్తారని భావించామని, కానీ ఇప్పటికీ ఆస్పత్రిని ప్రజలకు అందుబాటులోకి తీసుకురాకపోవడం బాధాకరమన్నారు. ఈ ఆస్పత్రి ద్వారా ఐదు నుంచి ఆరు జిల్లాల ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందుతాయని, ప్రాణాపాయ పరిస్థితుల్లో హైదరాబాద్ వెళ్లే అవసరం తగ్గుతుందని అన్నారు. వెంటనే టెండర్లు పిలిచి వైద్య పరికరాలు ఏర్పాటు చేసి సూపర్ స్పెషాలిటీ సేవలు ప్రారంభించాలని డిమాండ్ చేశారు. కేవలం రిబ్బన్ కట్టడం, శిలాఫలకాలు ఆవిష్కరించడం కాకుండా ప్రజలకు సేవలు అందేలా చర్యలు తీసుకోవాలన్నారు. సోమశిల, ఈగలపెంట, మన్ననూరు, జోగులాంబ ప్రాంతాల్లో టూరిజం అభివృద్ధికి తమ ప్రభుత్వం ప్రత్యేక ప్రణాళికలు అమలు చేసిందని తెలిపారు. సోమశిలలో ప్రస్తుతం ముఖ్యమంత్రి బస చేస్తున్నారని తెలిసిందని, అక్కడ చేపట్టిన అభివృద్ధి పనులు రాష్ట్రానికి ఆదర్శంగా నిలిచాయని పేర్కొన్నారు.
సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రి పక్కనే నిర్మిస్తున్న టూరిజం ప్లాజా ద్వారా రోగుల బంధువులకు వసతి సౌకర్యాలు కల్పించాలని లక్ష్యంగా పెట్టుకున్నామని చెప్పారు. కన్వెన్షన్ సెంటర్‌తో కూడిన ఈ ప్రాజెక్టు పనులు 2023 ఎన్నికల నాటికి ఎలా ఉన్నాయో ఇప్పటికీ అలాగే ఉన్నాయని విమర్శించారు. ఫైళ్లను తెప్పించి కాంట్రాక్టర్లతో మాట్లాడి వెంటనే పనులు పునఃప్రారంభించాలని కోరారు. మన్యంకొండ రోప్‌వే, హరిత హోటల్, ట్యాంక్‌బండ్ అభివృద్ధి పనులు కూడా మధ్యలోనే ఆగిపోయాయని మాజీ మంత్రి ఆవేదన వ్యక్తం చేశారు. ట్యాంక్‌బండ్ వద్ద నెక్లెస్ రోడ్, ఉమెన్స్ పార్క్, ఫుడ్ కోర్టు, సైకిల్ ట్రాక్, చిల్డ్రన్స్ పార్క్, మ్యూజికల్ నైట్ వేదిక వంటి సదుపాయాలను పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తేవాలని సూచించారు. కులవృత్తుల అభివృద్ధి కోసం నిర్మించిన శిల్పరామం మూసివేయడం, చిల్డ్రన్స్ ఆమ్యూజ్‌మెంట్ పార్క్ పనులు నిలిపివేయడం దురదృష్టకరమన్నారు. అభివృద్ధి ప్రాజెక్టులను రాజకీయాలకు అతీతంగా పూర్తి చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ రాజేశ్వర్ గౌడ్, ముడా మాజీ చైర్మన్ గంజి వెంకన్న, పార్టీ పట్టణ అధ్యక్షుడు శివరాజ్, మండల అధ్యక్షుడు దేవేందర్ రెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఆంజనేయులు, పలువురు సీనియర్ నాయకులు, కార్పొరేటర్లు పాల్గొన్నారు.

## తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**ఆర్డీవో బాన్సీ లాల్....**

**కొల్లాపూర్ జూన్ 2 ప్రజా జ్యోతి**
నాగర్ కర్నూల్ జిల్లా కొల్లాపూర్ నియోజక వర్గం పట్టణ పరిధిలో ఉన్న ఆర్డీవో కార్యాలయం ఆవరణలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించిన ఆర్డిఓ బాన్సీ లాల్. తెలంగాణ రాష్ట్ర సాధనకు తెలంగాణ ఉద్యమానికి తెలంగాణ రాష్ట్రంలో ఉన్న యువత ఉద్యోగాలు చదువులను వదిలిపెట్టి వారి మంచి భవిష్యత్ కోసం జీవితాలను పక్కన పెట్టి తెలంగాణ ఉద్యమానికి పోరాటానికి సిద్ధమై ముందడుగు వేసిన ప్రతి ఒక్క అమరవీరులకి జోహార్ జోహార్. తెలంగాణను సాధించుకుంటే యావత్ తెలంగాణలో ఉన్న ప్రతి యువకులకి ఉద్యోగాలు వస్తావి అని ఉద్యమంలో పాల్గొన్న విద్యార్థులు సకల జన సమ్మె వాదంతో విద్యార్థులు ప్రాణ త్యాగాలు చేసి సాధించిన తెలంగాణను జూన్ 2 మంగళవారం రోజు ఆర్డిఓ కార్యాలయం ఆవరణలో జెండా ఎగరవేసి అమరవీరులకు జోహార్లు చెబుతూ అమరవీరులను స్మరించుకుంటూ,తెలంగాణ విద్యార్థులు మన తెలంగాణ రావాలి అని గుండెల్లో భగభగ మండే మంటతో నిలిచిన యువకుల త్యాగాలపై అవతరించిన తెలంగాణను యావత్ సమాజము అమరవీరులకు జోహార్ జోహార్లు అర్పిస్తున్న తెలంగాణ సమాజం. విద్యార్థులు కాలేజీలో చదువుకునే వయసులో చదువులను వదిలిపెట్టి పుస్తకాలు పట్టవలసిన చేతులు




ఉద్యమాల తెలంగాణ ఉద్యమా జండాలను పట్టి, తెలంగాణను సాధించుకున్న తెలంగాణ సమాజం, విద్యార్థుల బంగారు భవిష్యత్తు చూసుకోవలసిన వయసులో తెలంగాణ భవిష్యత్తు కోసం తమ జీవితాలను ఆత్మర్పణ చేసిన విద్యార్థులకు తెలంగాణ యావత్ సమాజము మొత్తం జోహార్ జోహార్. తెలంగాణ ప్రజలకు వాళ్లు చేసిన త్యాగానికి మన తెలంగాణ సమాజం ఎలాలేని లెక్కలు కట్టలేమని వారి అక్షరం వారి కలలు వారి ఆశయాలు వారి ఆత్మ గౌరవ పోరాటాలు ఎప్పటికీ సజీవము కాదు, తెలంగాణ రాష్ట్రంలో ప్రతి ఒక్కరు స్వేచ్ఛగా తెలంగాణ ఫలాలు అనుభవిస్తున్నారు అంటే అది తెలంగాణ అమరవీరుల త్యాగఫలం అని సమాజం గుర్తించాలి. ఈ తెలంగాణ సమాజం, కార్యక్రమంలో. వివిధ పార్టీల నేతలు అధికారులు ఉన్నారు.

## అమర వీరుల త్యాగాలకు నివాళిగా తెలంగాణ ఆవిర్భావ వేడుకలు

మహమ్మదాబాద్, జూన్ 2 ( ప్రజా జ్యోతి ) : తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని మహమ్మదాబాద్ మండలంలోని గాదిర్యాల్, మంగంపేట్, చౌదర్పల్లి, నంచర్ల గ్రామాల్లో ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ కార్యాలయాలు, విద్యాసంస్థలు, పలు ప్రజా సంస్థల ఆధ్వర్యంలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ప్రాణత్యాగం చేసిన అమర వీరులకు ఘన నివాళులు అర్పించారు. పలువురు అధికారులు, ప్రజాప్రతినిధులు తెలంగాణ ఏర్పాటుతో సాధించిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రస్తావిస్తూ ప్రజలకు రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.
కార్యక్రమాల్లో అధికారులు, ప్రజాప్రతినిధులు, ఉపాధ్యాయులు, యువకులు మరియు గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.




## ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**– కాంగ్రెస్ ప్రభుత్వ సంక్షేమ పథకాలతో గ్రామాభివృద్ధి సాధ్యం : సర్పంచ్ దశరథ్ రెడ్డి**



**అడ్డాకుల, జూన్ 2 ( ప్రజా జ్యోతి ) :**
అడ్డాకుల గ్రామపంచాయతీ కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ దశరథ్ రెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలను ఉద్దేశించి సర్పంచ్ దశరథ్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం జరిగిన 60 ఏళ్ల పోరాట ఫలితంగా ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిందని అన్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ అధినేత్రి సోనియా గాంధీ కి అడ్డాకుల ప్రజల తరఫున కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని పేర్కొన్నారు.
ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వంలో దేవరకద్ర ఎమ్మెల్యే మధు సుధన్ రెడ్డి పూర్తి సహకారంతో గ్రామాభివృద్ధికి కృషి చేస్తున్నామని తెలిపారు. మండల నాయకుల సూచనలతో అడ్డాకుల గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నామని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల వల్ల ప్రజలకు మేలు జరుగుతోందని పేర్కొన్నారు. రూ.2 లక్షల రైతు రుణమాఫీతో రైతన్నల ముఖాల్లో చిరునవ్వు కనిపిస్తోందన్నారు. 200 యూనిట్ల ఉచిత విద్యుత్‌తో పేద కుటుంబాలకు విద్యుత్ బిల్లుల భారం తగ్గిందని తెలిపారు. సన్న వడ్లకు క్వింటాల్‌కు రూ.500 బోనస్ ఇవ్వడం ద్వారా రైతులకు తగిన ప్రతిఫలం లభిస్తోందన్నారు. మహాలక్ష్మి పథకం కింద మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రూ.500కే గ్యాస్ సిలిండర్ అందిస్తున్నామని, ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా నిరుపేదలకు రూ.5 లక్షలతో పక్కా ఇళ్లు మంజూరు చేస్తున్నామని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అడ్డాకుల గ్రామంలోని ప్రతి అర్హుల ఇంటికి చేరేలా కృషి చేస్తానని సర్పంచ్ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ సాయి, గంగుల శ్రీనివాస్ రెడ్డి, విజయమోహన్ రెడ్డి, శేఖర్ రెడ్డి, యువకులు, వార్డు సభ్యులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ కూలీలకు పెండింగ్ కూలి డబ్బులు చెల్లించాలి

### కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు ఎస్ హన్మంతు

**కొల్లాపూర్ జూన్ 2 ప్రజా జ్యోతి**
పెంట్లవెల్లి మండలంలోని గోపాలపురం గ్రామంలో మంగళవారం నాడు ఉపాధి హామీ లో పనిచేస్తున్న కూలీల దగ్గరికి వెళ్లి వారి సమస్యలను అడిగి తెలుసుకోవడం జరిగింది ఆ సందర్భంగా కేవీపీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు ఎస హన్మంతు మాట్లాడుతూ ఉపాధి కూలీలకు మూడు వారాల పెండింగ్ కూలి డబ్బులు తక్షణమే ఇవ్వాలని అలాగే పేస్లిప్పు ఇవ్వాలని పనిలో అవసరమైనటువంటి గుణపం పారా తట్టా ఇవ్వాలని పని ప్రదేశంలో టెంటు సౌకర్యం ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఉపాధి హామీ చట్టాన్ని నీరు కారుస్తూ విబిజి రామ్ చట్టాన్ని కొత్త చట్టం తీసుకొచ్చారని గ్రామీణ జాతీయ ఉపాధి హామీ పథకం గతంలో ఉన్న విధానాన్ని అమలు చేయాలని కొత్త పథకాన్నీ రద్దు చేయాలని అన్నారు ఉపాధి పథకాన్ని 200 రోజులకు పెంచాలని రోజుకూలి 600 ఇవ్వాలని అన్నారు.కార్యక్రమంలో వ్యవసాయ కార్మికుల సంఘం నాయకులు బండారు శ్రీనివాసులు కురుమయ్య కూలీలు కాజా సాయిలీల శ్యామలమ్మ శాంతమ్మ మాసన గౌడ్ పరమేష్ గౌడ్ బాలయ్య కురుమయ్య లచ్చన్న గౌడ్ నడిపి కాజా తదితరులు పాల్గొన్నారు.



# ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా గ్రామసభలు పకడ్బందీగా నిర్వహించాలి

## – పర్యావరణ వారోత్సవాలతో ప్రజల్లో అవగాహన పెంపొందించాలి : సీఎస్ రామకృష్ణారావు

**మహబూబ్‌నగర్, జూన్ 2 ( ప్రజా జ్యోతి బ్యూరో ) :**
రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా పర్యావరణ వారోత్సవాల నిర్వహణతో పాటు గ్రామసభలు, వార్డు సభలను సమర్థవంతంగా నిర్వహించాలని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణ రావు సూచించారు. మంగళవారం హైదరాబాద్ నుంచి జిల్లా కలెక్టర్లతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో ఆయన మాట్లాడారు. ఈ సమావేశానికి మహబూబ్‌నగర్ కలెక్టర్ క్యాంప్ కార్యాలయం నుంచి జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా హాజరయ్యారు.

ఈ సందర్భంగా సీఎస్ రామకృష్ణారావు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ఈ నెల 4, 6, 8, 10 తేదీలలో గ్రామసభలు, వార్డు సభలు నిర్వహించి ప్రజల్లో వివిధ అంశాలపై అవగాహన కల్పించడంతో పాటు ప్రత్యక్ష ప్రజా భాగస్వామ్యాన్ని పెంపొందించాలని సూచించారు. రైతాంగం స్థిరమైన వ్యవసాయం కోసం పంటల మార్పిడి దిశగా అడుగులు వేయాల్సిన అవసరంపై అవగాహన కల్పించాలని అన్నారు. వర్షాకాల సన్నద్ధత, విస్తృత స్థాయి మొక్కల నాటకం, ఘన వ్యర్థాల నిర్వహణ ద్వారా పరిశుభ్రమైన గ్రామాల నిర్మాణంపై ప్రజల్లో చైతన్యం తీసుకురావాలని సూచించారు. స్వయం సహాయక సంఘాలు, స్థానిక నాయకుల భాగస్వామ్యంతో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా అధికారులతో సమావేశమైన కలెక్టర్ ఖుష్బూ గుప్తా మాట్లాడుతూ జూన్ 4, 6, 8, 10 తేదీలలో జిల్లా వ్యాప్తంగా మండలాల వారీగా గ్రామసభలు, మున్సిపాలిటీల వారీగా వార్డు సభలు సమన్వయంతో పకడ్బందీగా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా పర్యావరణ వారోత్సవాలను కొనసాగిస్తూనే గ్రామసభలను నిర్వహించాలని తెలిపారు. మండలాల వారీగా అనుకూల తేదీలను నిర్ణయించి అన్ని గ్రామాల్లో సభలు జరిగేలా చూడాలని డీపీవో, మున్సిపల్ కమిషనర్లకు ఆదేశించారు. రైతాంగం పంట మార్పిడి దిశగా ముందుకు వెళ్లేలా అవగాహన కల్పించాలని






సూచించారు. స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ప్రక్రియ, ఘన వ్యర్థాల నిర్వహణ, ఇంకుడు గుంతల ప్రాధాన్యత, మొక్కల పెంపకం వంటి అంశాలపై ప్రజల్లో చైతన్యం కల్పించాలని అన్నారు. రానున్న వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకొని విపత్తు నిర్వహణ బృందాలు అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. గ్రామస్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు అధికారులు సమన్వయంతో కార్యక్రమాలను విజయవంతం చేయాలని సూచించారు. గ్రామసభల్లో రైతులకు ఆయిల్ ఫామ్, హార్టికల్చర్, ఫార్మర్ రిజిస్ట్రీ, నానో యూరియా తదితర అంశాలపై అవగాహన కల్పించాలని తెలిపారు. ఫార్మర్ రిజిస్ట్రీ ప్రక్రియను వేగవంతం చేయాలని సంబంధిత శాఖల అధికారులకు ఆదేశించారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్, రెవెన్యూ అదనపు కలెక్టర్ జె.ఎల్.బి హరిప్రియ, జడ్పీ సీఈఓ ఇంచార్జి డీపీవో వెంకట్ రెడ్డి, డీఆర్డీఓ నరసింహులు, జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి రవీందర్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి బి. వెంకటేష్, మున్సిపల్ కమిషనర్లు, ఇతర జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# సామాజిక న్యాయం కోసం జ్ఞాన చైతన్య యాత్ర ప్రారంభం

## –బస్సు యాత్రలో ఎంపీ మల్లు రవి,మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్



**అలంపూర్ డివిజన్ (ప్రజాజ్యోతి) జూన్ 02:**
ఎస్సీ,ఎస్టీ,బీసీ, మైనార్టీలు మరియు ఈడబ్ల్యూఎస్ వర్గాల ప్రజల హక్కుల పరిరక్షణ,సామాజిక న్యాయం,సమానసామాజిక న్యాయం కోసం జ్ఞాన చైతన్య యాత్ర ప్రారంభం అవకాశాల సాధన లక్ష్యంగా చేపట్టిన జ్ఞాన చైతన్య బస్సు యాత్ర ను నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ మల్లు రవి మంగళవారం ఘనంగా ప్రారంభించారు.జోగులాంబ గద్వాల జిల్లా పవిత్ర పుణ్యక్షేత్రమైన జోగులాంబ అమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం ఎంపీ మల్లు రవి జెండా ఊపి యాత్రను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,భారత రాజ్యాంగం కల్పించిన హక్కులు ప్రతి పేద, బడుగు,బలహీన వర్గాల ప్రజలకు చేరేలా కాంగ్రెస్ పార్టీ కట్టుబడి పనిచేస్తోందని పేర్కొన్నారు.సామాజిక న్యాయం,విద్య,ఉపాధి అవకాశాలు,సంక్షేమ పథకాలపై ప్రజల్లో అవగాహన కల్పించడమే జ్ఞాన చైతన్య బస్సు యాత్ర ప్రధాన ఉద్దేశమని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏఐసీసీ కార్యదర్శి సంపత్ కుమార్,సీడ్ కార్పొరేషన్ చైర్‌పర్సన్ సరితమ్మ, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు రాజీవ్ రెడ్డి,మాజీ డీసీసీబీ చైర్మన్ విష్ణువర్ధన్ రెడ్డి,పార్టీ నాయకులు,కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు మరియు పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

# తెలంగాణ సాధన స్ఫూర్తిని నిలబెట్టాలి

## మాజీ మంత్రి డా.సి.లక్ష్మారెడ్డి

**జడ్చర్ల, జూన్ 2 ( ప్రజా జ్యోతి ) :**
తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని జడ్చర్ల పట్టణంలో మాజీ మంత్రి డా సి లక్ష్మా రెడ్డి జాతీయ జెండాతో పాటు బీఆర్ఎస్ పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రజలందరికీ తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, 14 ఏండ్ల సుదీర్ఘ ఉద్యమ పోరాటం ఫలితంగానే తెలంగాణ రాష్ట్రం సాధ్యమైందన్నారు. తెలంగాణ ఉద్యమంలో కే. చంద్రశేఖర్ రావు తో కలిసి పాల్గొనడం తన అదృష్టంగా భావిస్తున్నానని పేర్కొన్నారు. తెలంగాణ కోసం అనేక మంది నాయకులు పదవులను త్యాగం చేసి పోరాడారని గుర్తుచేశారు.బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో తెలంగాణ రాష్ట్రాన్ని దేశంలోనే నెంబర్ వన్ స్థాయికి తీసుకెళ్లామని ఆయన పేర్కొన్నారు. అయితే కాంగ్రెస్ ప్రభుత్వ రెండున్నరేళ్ల పాలనలో రాష్ట్రం తిరోగమన దిశగా వెళ్తోందని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వ విధానాలు తెలంగాణకు శాపంగా మారాయని, అన్ని రంగాల్లో ప్రభుత్వం విఫలమైందని మండిపడ్డారు. ధాన్యం



కొనుగోలు విషయంలో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారని తెలిపారు. వడ్లు, మొక్కజొన్న కొనుగోళ్లలో జాప్యం, హమాలీలు మరియు లారీల కొరత, మిల్లర్ల దోపిడీ కారణంగా రైతులు నష్టపోయారని ఆరోపించారు. రాష్ట్ర వ్యాప్తంగా బీఆర్ఎస్ నాయకులు రైతులకు మద్దతుగా పోరాటాలు నిర్వహించి ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొచ్చారని చెప్పారు. భవిష్యత్తులో కూడా ఇదే పోరాట స్ఫూర్తితో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడాలని మాజీ మంత్రి డా.సి.లక్ష్మారెడ్డి పిలుపునిచ్చారు.

# కోటకొండ గ్రామపంచాయతీ కార్యాలయంలో జాతీయ జెండా ఆవిష్కరణ చేసిన గ్రామ సర్పంచ్

నారాయణపేట ప్రతినిధి జూన్ 2 ప్రజా జ్యోతి
నారాయణపేట మండలం కోటకొండ గ్రామంలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా కోటకొండ గ్రామపంచాయతీ కార్యాలయంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి ఆధ్వర్యంలో జాతీయ జెండాను ఆవిష్కరించారు గ్రామ సర్పంచ్ వెంకట్రాములు గౌడ్, అనంతరం తెలంగాణ ఉద్యమకారులను తెలంగాణ అమరవీరులను గుర్తు చేసుకుంటూ తెలంగాణ వచ్చిన తర్వాత ఎంతో అభివృద్ధి చెందామని ఇంకా అభివృద్ధి చెందాల్సిన అవసరం ఉందని వారు అన్నారు, కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కె శ్రీనివాస్, మాజీ కోఆప్షన్ నెంబర్ యాదగిరి, వార్డు మెంబర్లు భగవాన్, రఫీ, గోవిందు, మాజీ వార్డు మెంబర్లు చెవుల మల్లేష్, ప్రవీణ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆశ వర్కర్లు, గ్రామ యువకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు




# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటనను విజయవంతం చేయాలి

## – అధికారులకు రాష్ట్ర మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, జూపల్లి కృష్ణారావు ఆదేశాలు

మహబూబ్‌నగర్, జూన్ 2 ( ప్రజా జ్యోతి బ్యూరో ) : ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాల్లో చేపట్టిన కీలక సాగునీటి ప్రాజెక్టుల సందర్శనకు రానున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటనను విజయవంతం చేసేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని రాష్ట్ర సాగునీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు ఆదేశించారు.

నాగర్‌కర్నూల్, మహబూబ్‌నగర్, నారాయణపేట, గద్వాల జిల్లాల్లో నిర్మాణంలో ఉన్న సాగునీటి ప్రాజెక్టుల పరిశీలన కోసం ముఖ్యమంత్రి ఈ నెల 4, 5 తేదీల్లో పర్యటించనున్న నేపథ్యంలో మంగళవారం హైదరాబాద్‌లోని డా.బీఆర్. అంబేద్కర్ తెలంగాణ సెక్రటేరియట్ నుంచి ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలు, ఎమ్మెల్యేలు, ఉన్నతాధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా పర్యటన మార్గం, భద్రతా ఏర్పాట్లు, ప్రజాప్రతినిధుల సమన్వయం, సాగునీటి ప్రాజెక్టుల వద్ద చేపట్టాల్సిన ఏర్పాట్లపై మంత్రులు అధికారులతో సవివరంగా చర్చించారు. అన్ని ఏర్పాట్లను ఎలాంటి లోటుపాట్లు లేకుండా పూర్తి చేయాలని అధికారులకు సూచించారు.
మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రైతాంగ సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. సాగునీటి రంగ అభివృద్ధి ద్వారా వ్యవసాయాన్ని మరింత బలోపేతం చేయాలనే లక్ష్యంతో ప్రభుత్వం ముందుకు సాగుతోందన్నారు. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో నిర్మితమవుతున్న నీటిపారుదల ప్రాజెక్టులు పూర్తయితే రైతులకు వరంగా మారుతాయని పేర్కొన్నారు.ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా ప్రాజెక్టుల ప్రాధాన్యత, కొత్త ఆయకట్టు, రైతులకు కలిగే ప్రయోజనాలు, భవిష్యత్ కార్యాచరణ తదితర అంశాలను సమగ్రంగా వివరించేందుకు అధికారులు సిద్ధంగా ఉండాలని మంత్రి సూచించారు. పర్యటనలో పాల్గొనే వారికి తాగునీరు, రవాణా, వైద్య సదుపాయాలు తదితర ఏర్పాట్లు ముందుగానే పూర్తి చేయాలని ఆదేశించారు.మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ ముఖ్యమంత్రి పర్యటన రాష్ట్ర ప్రభుత్వ ప్రతిష్ఠాత్మక కార్యక్రమమని, జిల్లాల వారీగా అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు. భద్రతా ఏర్పాట్ల విషయంలో ఎలాంటి నిర్లక్ష్యానికి తావులేకుండా పోలీసు శాఖ అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. ప్రజాప్రతినిధులు, అధికారుల మధ్య సమన్వయం మెరుగుపడేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. మహబూబ్‌నగర్ కలెక్టర్ క్యాంప్ కార్యాలయం నుంచి జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా, ఎస్పీ దరావత్ జానకి వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఖుష్బూ గుప్తా మాట్లాడుతూ మహబూబ్‌నగర్ జిల్లాలో కరివెన, ఉదండాపూర్ రిజర్వాయర్ల సందర్శనకు అవసరమైన ఏర్పాట్లు పూర్తి చేస్తున్నట్లు మంత్రులకు వివరించారు. ఈ సమావేశంలో ఆర్డీఓ నవీన్, ఇరిగేషన్ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# వైభవంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**-పేట చౌరస్తాకు తెలంగాణ చౌరస్తాగా మంత్రి వాకిటి శ్రీహరి నామకరణం**

**-ఇకపై ఈ చౌరస్తాలో ఓ సాంప్రదాయంగా రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు నిర్వహించాలి : మంత్రి వాకిటి శ్రీహరి**



**మక్తల్ నియోజకవర్గ ప్రతినిధి, జూన్ 02 (ప్రజా జ్యోతి):** తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో పార్టీలకు అతీతంగా ఉద్యమాలు చేసి ఎందరో అమరుల త్యాగాల వల్ల ఏర్పడ్డ తెలంగాణలో పదేళ్లపాటు కుటుంబ పాలన కొనసాగిస్తూ తెలంగాణ రాష్ట్రం కోసం పోరాటం చేసిన ఉద్యమకారులను గుర్తించకుండా రాష్ట్ర ప్రజలకు మాయమాటలు చెప్పి పదేళ్ళు పాలించింది సరిపోలేదని తెలంగాణ ఉద్యమకారులతో కలిసి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తుంటే అడ్డుపడుతున్న వారిని తెలంగాణ ద్రోహులనాలని రాష్ట్ర పశుసంవర్ధక మత్స్య క్రీడలు యువజన శాఖ మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరి అన్నారు. మంగళవారం తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా నారాయణపేట జిల్లా మక్తల్ మండల కేంద్రంలోని నారాయణపేట క్రాస్ రోడ్ లో తెలంగాణ ఉద్యమకారులు జి.నీలప్ప ముదిరాజ్ ఆధ్వర్యంలో నిర్వహించిన తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలకు రాష్ట్ర పశుసంవర్ధక మత్స్య క్రీడల యువజన శాఖ మంత్రి వాకిటి శ్రీహరి ముఖ్యఅతిథిగా పాల్గొని భగత్ సింగ్ విగ్రహానికి, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ తల్లి చిత్రపటాలకు పూల మాలలు వేసి తెలంగాణ అమరవీరులకు ఘనంగా నివాళులర్పించారు. వందేమాతరం అనంతరం మంత్రి వాకిటి శ్రీహరి ఉద్యమకారుడు నీలప్పతో కలిసి జాతీయ జెండాను ఎగరవేశారు. ఈ సందర్భంగా నీలప్ప ముదిరాజ్ మాట్లాడుతూ తెలంగాణ అవతరణ దినోత్సవాన్ని అన్ని పార్టీలు కలిసి చేసుకోవాల్సి ఉండగా రాజకీయల లబ్ది కోసం కొందరు రాత్రికి రాత్రే ప్రత్యేక జెండా కట్టని ఏర్పాటు చేసి జెండా ఎగురవేసి తెలంగాణ గీతాన్ని ఆలపించక కుండా మొక్కుబడిగా జెండా ఎగరేయడం తెలంగాణపై వారికి శ్రద్ధపై శంకించాల్సి ఉందని ఆయన అన్నారు. అనంతరం మంత్రి వాకిటి శ్రీహరి మాట్లాడుతూ తెలంగాణ సాధించుకున్నాక గత ప్రభుత్వ నాయకులు వారి ప్రాంతాలను అభివృద్ధి చేసుకున్నారు తప్ప దక్షిణ తెలంగాణ కరువుతో వలసల జిల్లాగా ఉన్న ఉమ్మడి పాలమూరు జిల్లాను పట్టించుకోలేదని జీవనదిగా కృష్ణానది పారుతున్న ఆ నీటిని ఉపయోగించుకుని ఈ ప్రాంత సాగు తాగునీరు అభివృద్ధికి ఇప్పుడు అడుగులు పడుతున్నాయని అందుకు రాజకీయాలకతీతంగా కలిసికట్టుగా ఉమ్మడి పాలమూరు జిల్లాను అభివృద్ధి చేసుకుందామని అందుకు అందరు చేతులు కలపాలని మంత్రి వాకిటి శ్రీహరి అన్నారు.ఆనాడు తెలంగాణ రాష్ట్ర సాధన కోసం తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్నటువంటి ఉద్యమకారులను రాష్ట్ర ప్రభుత్వం గుర్తించి ప్రతి ఒక్కరికి 5 లక్షల రూపాయల ఇందిరమ్మ ఇళ్ల కేటాయించి సత్కరిస్తామని గత సంవత్సరం హామీ ఇవ్వడం జరిగిందన్నారు. తెలంగాణ ఉద్యమకారులను గౌరవించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ అధినేత్రి సోనియాగాంధీకి ఈ సందర్భంగా మంత్రి వాకిటి శ్రీహరి తెలంగాణ రాష్ట్ర ప్రజల తరఫున కృతజ్ఞతలు తెలిపారు. ఆనాడు తెలంగాణ ఉద్యమంలోనే కాకుండా నేడు తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు వైభవంగా నిర్వహించినటువంటి ఉద్యమకారులు జి.నీలప్ప ముదిరాజును మంత్రి అభినందించారు. 12 సంవత్సరాలుగా నారాయణపేట క్రాస్ రోడ్డులో కొనసాగుతున్న తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ముందు తరాలు కూడా సాంప్రదాయంగా నిర్వహించేందుకు వచ్చే ఏడాది ఇదే చౌరస్తాలో అత్యంత వైభవంగా తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ వేడుకలు నిర్వహించాలని తెలంగాణ ఉద్యమకారుడు జి.నీలప్ప ముదిరాజ్ కు సూచించడం జరిగింది. గత కొన్నేళ్లుగా తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు నిర్వహిస్తున్న ఈ నారాయణపేట చౌరస్తా నేటి నుంచి తెలంగాణ చౌరస్తాగా నామకరణం చేస్తున్నానని మంత్రి వాకిటి శ్రీహరి మానవహారం నిర్వహించి తెలిపారు.తెలంగాణ రాష్ట్ర సాధనలో ఈ ప్రాంతానికి చెందిన ఎంతోమంది యువకులు ఉద్యమకారులు మలిదశ ఉద్యమాన్ని ఉవ్వెత్తున తీసుకువెళ్లి రాష్ట్ర సాధన కోసం కృషి చేసిన ఈ ప్రాంతాన్ని ఎవరు కూడా గుర్తించలేదని మక్తల్ పట్టణంలోని ప్రధాన జాతీయ రహదారి పై ఉన్న ఈ చౌరస్తాన్ని తెలంగాణ చౌరస్తా అని పిలవాలని స్థానిక మున్సిపల్ కమిషనర్,చైర్మన్ కు తాను మంత్రి హోదాలో సిఫారసు లెటర్ ను పంపిస్తానని అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు,అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## సైబర్ నేరాలపై ప్రజా చైతన్యానికి మీడియా ముందుండాలి

వనపర్తి, జూన్ 2 (ప్రజాజ్యోతి): సైబర్ నేరాల బారిన పడిన బాధితులకు సత్వర సహాయం అందించేందుకు 1930 హెల్ప్‌లైన్‌ను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని, సైబర్ భద్రతపై ప్రతి ఇంటికీ అవగాహన చేరేలా మీడియా విస్తృత ప్రచారం నిర్వహించాలని జిల్లా ఎస్పీ సునిత రెడ్డి సూచించారు. మంగళవారం జిల్లా పోలీసు కార్యాలయంలోని సమావేశ మందిరంలో జిల్లాలోని ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులతో సైబర్ మోసాలు, 1930 హెల్ప్‌లైన్ సేవలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. సాంకేతిక పరిజ్ఞానం వేగంగా అభివృద్ధి చెందుతున్న నేపథ్యంలో సైబర్ నేరాలు కూడా కొత్త రూపాల్లో పెరుగుతున్నాయని తెలిపారు. ఆన్‌లైన్ మోసాలు, ఫేక్ లింకులు, నకిలీ ఉద్యోగాల పేరుతో మోసాలు, కస్టమర్ కేర్ మోసాలు, పెట్టుబడుల పేరుతో మభ్యపెట్టే ఘటనలు అధికమవుతున్నాయని పేర్కొన్నారు. ప్రజలు వ్యక్తిగత వివరాలు, బ్యాంకు ఖాతా సమాచారం, ఓటీపీలు, పాస్‌వర్డ్ ఎవరికీ వెల్లడించరాదని సూచించారు. సైబర్ మోసానికి గురైన వెంటనే 1930 హెల్ప్‌లైన్‌కు ఫిర్యాదు చేయాలని లేదా జాతీయ సైబర్ క్రైమ్ పోర్టల్‌లో ఫిర్యాదు నమోదు చేయాలని కోరారు. సకాలంలో ఫిర్యాదు అందితే మోసగాళ్ల ఖాతాలకు బదిలీ అయిన నగదును సంబంధిత బ్యాంకుల సహకారంతో హోల్డ్‌లో ఉంచి, చట్టపరమైన ప్రక్రియ ద్వారా బాధితులకు తిరిగి అందించే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని ఎస్పీ వివరించారు. సైబర్ నేరాల నివారణలో మీడియా పాత్ర అత్యంత కీలకమని పేర్కొంటూ, "ఒక వార్త వందల మందిని సైబర్ మోసాల నుంచి కాపాడగలదు" అని అన్నారు. ప్రజలకు అవగాహన కల్పించడం ద్వారా సైబర్ నేరాలను గణనీయంగా తగ్గించవచ్చని తెలిపారు. పోలీసు శాఖ, మీడియా, ప్రజలు సమన్వయంతో పనిచేస్తే సైబర్ నేరాల నియంత్రణ మరింత సమర్థవంతంగా సాధ్యమవుతుందని ఎస్పీ పేర్కొన్నారు. సమావేశంలో డిజిటల్ భద్రత, ఆన్‌లైన్ మోసాల గుర్తింపు, అత్యవసర పరిస్థితుల్లో తీసుకోవాల్సిన చర్యలపై మీడియా ప్రతినిధులకు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ రాజేష్ మీనా, డీఎస్పీ గిరిబాబు, సీఐ సుగంధర రత్నం, రూరల్ ఎస్సై హృషికేష్, వివిధ పత్రికలు, టీవీ ఛానళ్లకు చెందిన పాత్రికేయులు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.



## బిఆర్ఎస్ ఆధ్వర్యంలో ఘనంగా రాష్ట్ర ఆవిర్భావ వేడుకలు

**-బిఆర్ఎస్ జెండాను ఎగరవేసిన మాజీ ఎమ్మెల్యే చిట్టెం రాంమోహన్ రెడ్డి**

**మక్తల్ నియోజకవర్గ ప్రతినిధి, జూన్ 02 (ప్రజా జ్యోతి):** ప్రత్యేక తెలంగాణ ఉద్యమంలో కేసీఆర్ అలుపెరగని పోరాటంతోనే ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం సాధించుకున్నామని మక్తల్ మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి అన్నారు. తెలంగాణ వచ్చుడో కెసిఆర్ సచ్చుడో అన్న నినాదంతో ఆమరణ నిరాహార దీక్ష చేపట్టి చావు నోట్లో తలపెట్టి ప్రత్యేక తెలంగాణ సాధించారని గుర్తు చేశారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మంగళవారం నారాయణపేట జిల్లా మక్తల్ పట్టణంలోని నారాయణపేట క్రాస్ రోడ్ లో ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే చిట్టెం బిఆర్ఎస్ గులాబీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన కోసం సబ్బండ వర్గాలను ఏకం చేసి మిలియన్ మార్చ్ వంటి ఉద్యమాలతో కేంద్ర ప్రభుత్వంలో కదలిక తీసుకువచ్చి తప్పని పరిస్థితుల్లో పార్లమెంటులో తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు బిల్లు పెట్టాల్సిన పరిస్థితి కల్పించిన ఘనత మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ దేనని అన్నారు. కేసీఆర్ పోరాటం వల్ల ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటు అయింది అన్నారు. ప్రత్యేక రాష్ట్రాన్ని ప్రాణాలు అడ్డుపెట్టి సాధించిన కేసీఆర్ పదేళ్లపాటు తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి కోసం అలుపెరగని కృషి చేశారని అన్నారు. కేసీఆర్ పాలనలో 24 గంటల ఉచిత కరెంటు అందించడంతోపాటు వ్యవసాయ రంగాన్ని వలసలు వెళ్లిన తెలంగాణకే ఇతర రాష్ట్రాల నుండి వలసలు వచ్చే విధంగా వ్యవసాయాన్ని అభివృద్ధి చేసిన ఘనత కూడా కేసీఆర్ దేనని అన్నారు.కాంగ్రెస్ పార్టీ 420 హామీల మాయలో పడ్డ తెలంగాణ ప్రజలు కాంగ్రెస్ పార్టీకి అధికారం అప్పగిస్తే గడిచిన రెండున్నరేళ్లలో ఈ రాష్ట్రంలో జరిగిన అభివృద్ధి శూన్యమని అన్నారు. మళ్ళీ సారె రావాలి తెలంగాణ అభివృద్ధి జరగాలి అంటూ తెలంగాణ ప్రజానీకం ఎదురుచూస్తున్నారని అన్నారు. . ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పి. నరసింహా గౌడ్, మాజీ ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ చైర్మన్ దేవర మల్లప్ప, బి ఆర్ ఎస్ సీనియర్ నాయకులు కొత్త శ్రీనివాస్ గుప్తా, నాయకులు చిన్న హన్మంతు, అన్వర్ హుస్సేన్,జగ్గలి రాములు, మొగులప్ప ,బండారి ఆనంద్, మహమూద్ ,జుట్ల శంకర్, ఈశ్వర్ యాదవ్ ,నేతాజీ రెడ్డి , జె.సాగర్ తదితరులు పాల్గొన్నారు.



## వృద్ధురాలిపై లైంగిక దాడి, చోరీ కేసు ఛేదన

**- 24 గంటల్లోనే నిందితుడి అరెస్టు**

**- కేసును ఛేదించిన పోలీసు అధికారులకు రివార్డులు ప్రకటించిన ఎస్పీ సునిత రెడ్డి**

వనపర్తి, జూన్ 2 (ప్రజాజ్యోతి): వృద్ధురాలిపై లైంగిక దాడి చేసి బంగారు ఆభరణాలు, నగదు అపహరించిన కేసును వనపర్తి పోలీసులు 24 గంటల్లోనే ఛేదించారు. నిందితుడిని అరెస్టు చేసి అతడి వద్ద నుంచి బంగారు ఆభరణాలు, నగదు, మొబైల్ ఫోన్లు, ద్విచక్ర వాహనాన్ని స్వాధీనం చేసుకున్నట్లు జిల్లా ఎస్పీ సునిత రెడ్డి తెలిపారు. మంగళవారం జిల్లా పోలీసు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె వివరాలు వెల్లడించారు. మే 30న 55 ఏళ్ల వృద్ధురాలిని మాయమాటలతో మోటార్‌సైకిల్‌పై ఎక్కించుకుని వనపర్తి రూరల్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని శ్రీమేధా టౌన్‌షిప్ సమీపంలోని చెట్లపొదల్లోకి తీసుకెళ్లి లైంగిక దాడి చేసి, అనంతరం ఆమె వద్ద ఉన్న బంగారు ఆభరణాలు, నగదు దోచుకున్నట్లు బాధితురాలు ఫిర్యాదు చేసింది. ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు, డీఎస్పీ గిరిబాబు, సీఐ సుగంధ రత్నం ఆధ్వర్యంలో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి దర్యాప్తు చేపట్టారు. సీసీటీవీ ఫుటేజీలు, మొబైల్ టవర్ లొకేషన్లు తదితర సాంకేతిక ఆధారాల సహాయంతో జోగులాంబ గద్వాల జిల్లా గట్టు మండలం ఆలూరు గ్రామానికి చెందిన కుర్వ నవీన్ (24)ను అదుపులోకి తీసుకుని విచారించగా నేరాన్ని ఒప్పుకున్నాడు. నిందితుడి వద్ద నుంచి 7 గ్రాముల బంగారు ఆభరణాలు (మంగళసూత్రం, చెవి కమ్మలు), రూ.5 వేల నగదు, ఒక కత్తి, ఒక మోటార్‌సైకిల్, నిందితుడి సెల్‌ఫోన్‌తో పాటు 14 మొబైల్ ఫోన్లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. మహిళలపై నేరాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని, బాధితులకు న్యాయం చేయడం పోలీసు శాఖ ప్రధాన బాధ్యత అని ఎస్పీ సునిత రెడ్డి పేర్కొన్నారు. మహిళల భద్రతకు భంగం కలిగించే వారెవరైనా చట్టం నుంచి తప్పించుకోలేరని హెచ్చరించారు. కేసును త్వరితగతిన ఛేదించిన డీఎస్పీ గిరిబాబు, సీఐ సుగంధ రత్నం, ఎస్సైలు హృషికేష్, హరిప్రసాద్, కానిస్టేబుళ్లు నవీన్ గౌడ్, ఆంజనేయులు, రఫీ, అభిషేక్, యుగంధర్ గౌడ్‌లను ఎస్పీ అభినందించి రివార్డులు ప్రకటించారు. ఈ సమావేశంలో అదనపు ఎస్పీ రాజేష్ మీనా, డీఎస్పీ గిరిబాబు, సీఐ సుగంధ రత్నం, రూరల్ ఎస్సై హృషికేష్ తదితరులు పాల్గొన్నారు.



# తెలంగాణను దేశంలో ఆదర్శ రాష్ట్రంగా తీర్చిదిద్దింది బీఆర్ఎస్

## ఆల వెంకటేశ్వర్ రెడ్డి

**మహబూబ్‌నగర్, జూన్ 2 ( ప్రజా జ్యోతి బ్యూరో ) :**
తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా భూత్పూర్ మండల కేంద్రంలో మాజీ ఎమ్మెల్యే అల వెంకటేశ్వర రెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించారు. బీఆర్ఎస్ పార్టీ జెండాను మండల అధ్యక్షుడు బసవరాజు గౌడ్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రజలందరికీ తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో భాగంగా "తెలంగాణ వ్యతిరేకుల కుట్రలను చేధిద్దాం.. మన తెలంగాణను రక్షించుకుందాం" అంటూ బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా ఆల వెంకటేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ, 14 ఏండ్ల సుదీర్ఘ పోరాట ఫలితంగానే తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందన్నారు. కే. చంద్రశేఖర్ రావు నాయకత్వంలో జరిగిన ఉద్యమంలో పాల్గొనడం గర్వకారణమని పేర్కొన్నారు. బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో తెలంగాణ రాష్ట్రాన్ని దేశంలోనే నెంబర్ వన్ స్థాయికి తీసుకెళ్లామని తెలిపారు.

అన్ని వర్గాల ప్రజల సంక్షేమం కోసం బీఆర్ఎస్ ప్రభుత్వం కృషి చేసిందని ఆయన అన్నారు. అయితే కాంగ్రెస్ ప్రభుత్వం అమలు సాధ్యం కాని హామీలతో అధికారంలోకి వచ్చి ఇప్పుడు వాటిని గాలికి వదిలేసిందని విమర్శించారు. కాంగ్రెస్ పాలనలో తెలంగాణ రాష్ట్రం తిరోగమనంలో పయనిస్తోందని ఆరోపించారు. వరి, మొక్కజొన్న కొనుగోళ్ల విషయంలో ప్రభుత్వం పూర్తిగా



విఫలమైందని మండిపడ్డారు. రైతులు పంట పండించేందుకు ఎన్నో కష్టాలు పడితే, అమ్ముకునేందుకు ఇంకా ఎక్కువ ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. వడ్ల కొనుగోలు విషయంలో బీఆర్ఎస్ రైతులకు అండగా నిలిచి, ప్రభుత్వం పై ఒత్తిడి తీసుకొచ్చిందన్నారు. మిల్లర్ల తరుగు దోపిడీని అరికట్టి రైతులకు నష్టం జరగకుండా చర్యలు తీసుకున్నామని పేర్కొన్నారు. భవిష్యత్తులో కూడా ఇదే పోరాట స్ఫూర్తితో ప్రజా సమస్యలపై బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు నిరంతరం పోరాటం చేయాలని ఆల వెంకటేశ్వర్ రెడ్డి పిలుపునిచ్చారు.

# భౌగోళిక తెలంగాణ వచ్చింది.. సామాజిక తెలంగాణ ఇంకా సాధ్యం కాలేదు

## కందమూరి బ్రహ్మయ్య

**మహబూబ్‌నగర్, జూన్ 2 ( ప్రజా జ్యోతి బ్యూరో ) :**
తెలంగాణ రాష్ట్ర సాధనకు ప్రధాన సిద్ధాంతకర్త అయిన కొత్తపల్లి జయశంకర్ ఆశయాలు ఇంకా పూర్తిస్థాయిలో నెరవేరలేదని ఆచార్య జయశంకర్ సేవాసమితి మహబూబ్‌నగర్ జిల్లా అధ్యక్షుడు కండమురి బ్రహ్మయ్య పేర్కొన్నారు. భౌగోళిక తెలంగాణ సాధ్యమైనప్పటికీ, సామాజిక తెలంగాణ ఇంకా ఆవిష్కృతం కాలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో మాట్లాడిన ఆయన, తెలంగాణ ఉద్యమానికి మూలాధారమైన "నీళ్లు -- నిధులు -- నియామకాలు" అనే నినాదమే రాష్ట్ర ఏర్పాటుకు ప్రధాన బలం అని గుర్తు చేశారు. తెలంగాణ ప్రజలకు జల వనరులపై హక్కు, రాష్ట్ర సంపదపై సమాన భాగస్వామ్యం, యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించడమే ఉద్యమ లక్ష్యాలని తెలిపారు. రాష్ట్రం ఏర్పడిన తర్వాత కూడా నిరుద్యోగ సమస్య పూర్తిగా పరిష్కారం కాలేదని, గ్రామీణ ప్రాంతాల్లో పేదరికం, రైతాంగ సమస్యలు, విద్యా మరియు ఆరోగ్య రంగాల్లో అసమానతలు కొనసాగుతున్నాయని అన్నారు. అణగారిన వర్గాలకు సమాన అవకాశాలు దక్కే విధంగా పాలన సాగాల్సిన అవసరం ఉందని సూచించారు. ప్రకృతి సంపదల పరిరక్షణ కూడా తెలంగాణ ఉద్యమ ఆశయాల్లో భాగమేనని పేర్కొంటూ, అభివృద్ధి పేరుతో కొండలు, చెరువులు, వాగులు, అడవులు నాశనమవుతున్నాయనే ఆందోళన వ్యక్తం చేశారు. ఇది కేవలం పర్యావరణ సమస్య మాత్రమే కాకుండా భావితరాల భవిష్యత్తుకు సంబంధించిన అంశమని అన్నారు."ఆచార్య జయశంకర్ కలలుగన్న తెలంగాణ అంటే కేవలం భౌగోళిక సరిహద్దులు కాదు. ప్రతి పేదవాడి ఇంట్లో ఆశ వెలిగే తెలంగాణ, ప్రతి యువకుడికి అవకాశం దక్కే తెలంగాణ, ప్రతి రైతు



గౌరవంగా బతికే తెలంగాణ, ప్రకృతి సంపదలు పరిరక్షించబడే తెలంగాణ" అని బ్రహ్మయ్య పేర్కొన్నారు. ఆచార్య జయశంకర్ ఆశయాల సాధన కోసం సామాజిక న్యాయం, పారదర్శక పాలన, ప్రకృతి పరిరక్షణ, రైతాంగ సంక్షేమం, నిరుద్యోగ యువతకు అవకాశాలు, వెనుకబడిన వర్గాల సాధికారతపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించాలని ఆయన కోరారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ వేడుకలను కేవలం ఉత్సవాలుగా కాకుండా ఉద్యమ ఆశయాలను స్మరించుకునే సందర్భంగా మార్చుకోవాలని పిలుపునిచ్చారు.

ఈ సందర్భంగా ఆచార్య జయశంకర్ సేవాసమితి ఆధ్వర్యంలో తెలంగాణ ఉద్యమంలో విశేష సేవలందించిన ఉద్యమకారులు, కవులు, కళాకారులు, జర్నలిస్టులకు ఘన సన్మాన కార్యక్రమం నిర్వహించారు. తెలంగాణ ఉద్యమానికి తమ కలం, గళం, కళల ద్వారా బలాన్నిచ్చిన వారి సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో సహజ సికందర్ , ఖాజా, గంజి లక్ష్మీదేవి, శేఖర్ గౌడ్, మెట్టుకాడి ప్రభాకర్ ముదిరాజ్, దినేష్, రవి , బాలు తదితరులను ఘనంగా సన్మానించారు. వివిధ రంగాలకు చెందిన ప్రముఖులు, ఉద్యమకారులు, సామాజిక కార్యకర్తలు, సాహితీవేత్తలు, జర్నలిస్టులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# తెలంగాణ సాధన స్ఫూర్తిని నిలబెట్టాలి

### తెలంగాణ రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి

**కల్వకుర్తి, జూన్ 2 (ప్రజా జ్యోతి ) :**
తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని వెల్దండ, కల్వకుర్తి పట్టణంలో తెలంగాణ రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి జాతీయ జెండాతో పాటు బీఆర్ఎస్ పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రజలందరికీ తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 14 ఏండ్ల సుదీర్ఘ ఉద్యమ పోరాటం ఫలితంగానే తెలంగాణ రాష్ట్రం సాధ్యమైందన్నారు. తెలంగాణ ఉద్యమంలో కే. చంద్రశేఖర్ రావు తో కలిసి పాల్గొనడం తన అదృష్టంగా భావిస్తున్నానని పేర్కొన్నారు. తెలంగాణ కోసం అనేక మంది నాయకులు పదవులను త్యాగం చేసి పోరాడారని గుర్తుచేశారు. వడ్లు, మొక్కజొన్న కొనుగోళ్లలో జాప్యం, హమాలీలు మరియు లారీల కొరత, మిల్లర్ల దోపిడీ కారణంగా రైతులు నష్టపోయారని ఆరోపించారు. రాష్ట్ర వ్యాప్తంగా బీఆర్ఎస్ నాయకులు రైతులకు మద్దతుగా పోరాటాలు నిర్వహించి ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొచ్చారని చెప్పారు. భవిష్యత్తులో కూడా ఇదే పోరాట స్ఫూర్తితో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ మాజీ చైర్మన్లు ఎడమ సత్యం, రాచోటీ శ్రీశైలం, టిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు మధు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ లు, సింగం విజయ్ గౌడ్, బాలయ్య, మాజీ వైస్ ఎంపీపీ గోవర్ధన్, మాజీ కౌన్సిలర్లు మాజీ సర్పంచ్ లు బిఆర్ఎస్ పార్టీ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**గండీడ్, (ప్రజా జ్యోతి)జూన్ 2:**
తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఉమ్మడి గండీడ్ మండలం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (పీఏసీఎస్) కార్యాలయంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పీఏసీఎస్ చైర్మన్ లక్ష్మీనారాయణ జాతీయ జెండాను ఎగురవేసి రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో గండీడ్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అనంత లక్ష్మారెడ్డి, జితేందర్ రెడ్డి, మండల సర్పంచుల సంఘం అధ్యక్షుడు భగవంతు రెడ్డి, చిన్నయ్య, మాజీ వైస్ ఎంపీపీ ఈశ్వరయ్య గౌడ్, ఆశి రెడ్డి, బోయిని గోపాల్, బాలయ్య, గుముడల చెన్నయ్య, కేశవులు, పీఏసీఎస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.కార్యక్రమం అనంతరం ఒకరికి ఒకరు తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు.

## కోప్పునూర్ ఘనంగా ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**చిన్నంబావి, జూన్ 2 (ప్రజాజ్యోతి)**
తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను చిన్నంబావి మండలం కొప్పునూర్ గ్రామంలో ఘనంగా నిర్వహించారు. గ్రామ పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ వడ్డెమాన్ చిన్న బిచ్చన్న జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ సుదర్శన్‌రెడ్డి, మాజీ సర్పంచ్ బీచుపల్లి యాదవ్, బంకిమిది రమణారెడ్డి, వార్డు సభ్యులు తగరం శ్రీనివాస్, రేణుక, నిర్మల, చాముండేశ్వరి, కేసిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, మేడిపల్లి విష్ణువర్ధన్‌రెడ్డి, కాంతారెడ్డి, వడ్డెమాన్ విష్ణు విజయ్, తగరం కురుమయ్య, గ్రామ పంచాయతీ కార్యదర్శి, సిబ్బంది, ఆశా కార్యకర్తలు, అంగన్‌వాడీ ఉపాధ్యాయులు, గ్రామ యువకులు పాల్గొన్నారు.

## మార్చాల గ్రామంలో ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

### జాతీయ జెండా ఆవిష్కరించిన గ్రామ సర్పంచ్ కృష్ణారెడ్డి

కల్వకుర్తి జూన్ 2 (ప్రజా జ్యోతి):
తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని మార్చాల సర్పంచ్ తలసాని కృష్ణారెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మార్చాల గ్రామ ప్రజలకు తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ప్రాణ త్యాగం చేసిన అమరవీరులను స్మరించుకుంటూ వారి త్యాగాలు ఆశయాలు ప్రతి తెలంగాణ పౌరుడికి పూర్తిగా నిలుస్తాయని తెలిపారు అమరవీరుల కలలను సాకారం చేయడం ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు ప్రజల్లో ఐక్యత సామరస్యం అభివృద్ధి భావాలను పెంపొందించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ నిజాముద్దీన్,పంచాయతీ కార్యదర్శి రమేష్, వార్డు సభ్యులు కిషోర్, సికిందర్, అనురాధ జంగయ్య, రజిత మల్లేష్, అక్షయ విశ్వేశ్వర్, రాజశేఖర్, బాలరాజ్, జంగమయ్య, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీ, గ్రామ పెద్దలు యువకులు ఆశా వర్కర్లు అంగన్వాడీ టీచర్లు పాల్గొన్నారు.



# కేసీఆర్ నాయకత్వం విద్యార్థులుఉద్యమకారుల త్యాగాలతో సాకారమైన తెలంగాణ





## మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్

కల్వకుర్తి, జూన్ 2 (ప్రజా జ్యోతి) : తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం సాధన కోసం విద్యార్థులు, ఉద్యమకారులు చేసిన త్యాగాలు, పోరాటాల ఫలితంగా మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందని రాష్ట్ర మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ అన్నారు. మంగళవారం తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని కల్వకుర్తి మున్సిపల్ పట్టణంలోని తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం తెలంగాణ ఉద్యమంలో ప్రాణత్యాగం చేసిన అమరవీరుల స్థూపానికి పాలాభిషేకం చేసి ఘనంగా స్మరించుకున్నారు.తదుపరి కల్వకుర్తి ప్రయాణికుల ప్రాంగణంలో ఉప్పల చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో గత 78 రోజులుగా ఉచితంగా నిర్వహించిన అంబలి కేంద్రం, చలివేంద్రం ముగింపు కార్యక్రమంలో పాల్గొన్నారు. అలాగే ఆర్య వైశ్య సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. సుభాష్‌నగర్ కాలనీకి చెందిన సల్మా అనే మైనార్టీ కుటుంబం గృహ నిర్మాణ సమస్యను తెలుసుకొని వారి ఇంటిని సందర్శించి, ఇల్లు నిర్మాణానికి సహకరిస్తానని హామీ ఇచ్చారు.అనంతరం కల్వకుర్తి--తిరుపతి జాతీయ రహదారిపై వడ్లను ఎండబెడుతున్న రైతులను కలిసి వారి సమస్యలను తెలుసుకున్నారు. రైతులు పండించిన ధాన్యం, పంటలను ప్రభుత్వం సకాలంలో కొనుగోలు చేసి రైతుల ఖాతాల్లో వెంటనే నగదు జమ చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడిన బీఆర్ఎస్ నాయకుడు తర్నికల్ వాసి సురేష్ గౌడ్‌ను ఆయన నివాసంలో పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమాల్లో సూర్యప్రకాశ్ రావు, భావండ్ల మధు, కౌన్సిలర్లు రాము నాయక్, సుశీల, ఈశ్వరయ్య, మనోహర్ రెడ్డి, దారమోని గణేష్, ఆర్య వైశ్య సంఘం నాయకులు శ్రీనివాసులు, ప్రసాద్, పూరి రమేష్, పలువురు సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, మాజీ కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# పెద్దమారూర్ లో ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**చిన్నంబావి, జూన్ 2: (ప్రజాజ్యోతి)**

తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు చిన్నంబావి మండలంలోని పెద్దమారూర్ గ్రామంలో ఘనంగా నిర్వహించారు. గ్రామపంచాయతీ కార్యాలయం, ప్రాథమిక పాఠశాల, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జాతీయ పతాకాలను ఆవిష్కరించి.గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద సర్పంచ్ కేతాపగ జయమ్మ లక్ష్మయ్య జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఎన్నో ఉద్యమాలు, త్యాగాల ఫలితంగానే తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించిందన్నారు. అమరవీరుల ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క నాయకత్వంలో రాష్ట్రం అభివృద్ధి పథంలో ముందుకు సాగుతోందన్నారు. మంత్రి జూపల్లి కృష్ణారావు కృషితో కొల్లాపూర్ నియోజకవర్గంలో అభివృద్ధి పనులు వేగంగా జరుగుతున్నాయని తెలిపారు.అనంతరం గ్రామ ప్రాథమిక పాఠశాలలో హెచ్ఎం అలివేలు, జడ్పీహెచ్ఎస్‌లో హెచ్ఎం రవణమ్మ జాతీయ పతాకాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పోరాడి సాధించుకున్న తెలంగాణను బంగారు తెలంగాణగా తీర్చిదిద్దాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. తెలంగాణ సాధన కోసం ప్రాణత్యాగాలు చేసిన అమరవీరుల సేవలను భావితరాలకు తెలియజేయాలని సూచించారు.జూన్ 12న పాఠశాలలు ప్రారంభం కానున్న నేపథ్యంలో గ్రామంలోని ప్రతి విద్యార్థిని ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని తల్లిదండ్రులకు విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వ బడుల్లో



నాణ్యమైన విద్యతో పాటు అల్పాహారం, మధ్యాహ్న భోజనం, మిల్లెట్ ఆధారిత పోషకాహారం, ఉచిత పాఠ్యపుస్తకాలు, యూనిఫాంలు అందిస్తున్నట్లు తెలిపారు.జడ్పీహెచ్ఎస్ హెచ్ఎం రవణమ్మ మాట్లాడుతూ.. గత ఎస్ఎస్‌సీ ఫలితాల్లో పాఠశాల విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచారని తెలిపారు. అనుభవజ్ఞులైన ఉపాధ్యాయుల బోధనతో ప్రభుత్వ పాఠశాలలు మెరుగైన ఫలితాలు సాధిస్తున్నాయని, ప్రైవేట్ పాఠశాలలపై మోజు వీడి ప్రభుత్వ బడులను ఆదరించాలని కోరారు.కార్యక్రమంలో ఉపసర్పంచ్ నరేష్ హనుమంతురావు, కే. లక్ష్మయ్య, యాదవ్, మాజీ సర్పంచ్ కల్వకోల్ హుస్సేన్నయ్య, మాజీ ఎంపీటీసీ చంద్రయ్య, వార్డు సభ్యులు, గ్రామ కార్యదర్శులు, ఉపాధ్యాయులు, అంగన్‌వాడీ సిబ్బంది, ఆశా వర్కర్లు, గ్రామ పెద్దలు, విద్యార్థులు పాల్గొన్నారు.

# చిన్నంబావి గ్రామ పంచాయతీలో ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**-జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన సర్పంచ్ దివ్యశ్రీ, రంజిత్ కుమార్**

**చిన్నంబావి, జూన్ 2 (ప్రజా జ్యోతి)**

తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని చిన్నంబావి గ్రామ పంచాయతీ కార్యాలయ ఆవరణలో మంగళవారం ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ దివ్యశ్రీ రంజిత్ కుమార్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి గ్రామ ప్రజలకు తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం ఏర్పాటు చేసిన సభలో సర్పంచ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం జరిగిన ఉద్యమం చరిత్రాత్మకమైందని అన్నారు. విద్యార్థులు, ఉద్యోగులు, కార్మికులు, ప్రజాసంఘాలు, నిరుద్యోగ యువత సహా అన్ని వర్గాల ప్రజలు ఉద్యమంలో భాగస్వాములై తెలంగాణ ఆకాంక్షను సాకారం చేశారని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ పాత్ర విశిష్టమైందని, ఆయన ఉద్యమ స్ఫూర్తి తెలంగాణ ప్రజలకు మార్గదర్శకమైందని కొనియాడారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడటంతో ప్రజల ఆత్మగౌరవం పెరిగిందని, రాష్ట్ర అభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి సుహాసిని, ఉపసర్పంచ్ బిచ్చన్న, వార్డు సభ్యులు మల్లేష్, జ్యోతి, సుగుణమ్మ, అంగన్‌వాడీ సిబ్బంది, యువకులు, మహిళలు, గ్రామస్థులు పాల్గొన్నారు.



# ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యం



**కల్వకుర్తి, జూన్ 2 (ప్రజా జ్యోతి) :**

గ్రామంలోని ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా పనిచేస్తున్నామని సర్పంచ్ పాతర్ల రేణమ్మ తిరుపతయ్య అన్నారు. మంగళవారం కల్వకుర్తి రెవెన్యూ డివిజన్ పరిధిలోని ఊరుకొండ మండలం తిమ్మన్నపల్లి గ్రామంలోని ఏడవ వార్డులో బోరు మోటర్ ను సర్పంచ్ పాలకవర్గంతో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవికాలాన్ని దృష్టిలో పెట్టుకొని గ్రామంలో ప్రజలకు తాగునీటి సమస్యలు రాకుండా బోరు మోటర్ ను ప్రారంభించి ప్రజల దాహార్తిని తీర్చడం జరుగుతుందన్నారు. గ్రామంలో ప్రజలకు ఏ సమస్య ఉన్న తమ దృష్టికి తీసుకువస్తే సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ జిడ్డు కవిత వెంకటయ్య, మాజీ ఉపసర్పంచ్ శివ లీల రాజు,బండారు లాలయ్య, భాషమోని జంగయ్య, సురేష్, కృష్ణయ్య, జిడ్డు నరసింహ తదితరులు పాల్గొన్నారు.

# టీపీసీసీ ఉపాధ్యక్షుడిగా యాదయ్య నియామకం



**జడ్చర్ల, జూన్ 2 ( ప్రజా జ్యోతి )**

జడ్చర్లకు చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకుడు యాదయ్య ను తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (టీపీసీసీ) ఉపాధ్యక్షుడిగా నియమించినట్లు మహేష్ కుమార్ గౌడ్ ప్రకటించారు.ఈ మేరకు జారీ చేసిన నియామక పత్రాలను రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి చేతుల మీదుగా యాదయ్య స్వీకరించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు యాదయ్యకు శుభాకాంక్షలు తెలియజేస్తూ, పార్టీ బలోపేతానికి ఆయన సేవలు మరింత ఉపయోగపడతాయని ఆశాభావం వ్యక్తం చేశారు.

# జడ్చర్ల మున్సిపల్ కార్యాలయంలో ఘనంగా తెలంగాణ ఆవిర్భావ వేడుకలు

**జడ్చర్ల, జూన్ 2 ( ప్రజా జ్యోతి ) :**

రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని జడ్చర్ల మున్సిపల్ కార్యాలయంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మధుసూదన్ నాయక్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి రాష్ట్ర అభివృద్ధి, ప్రజల సంక్షేమం కోసం అందరూ సమిష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర సాధన కోసం జరిగిన ఉద్యమాన్ని స్మరించుకుంటూ అమరవీరులకు ఘన నివాళులు అర్పించారు. తెలంగాణ రాష్ట్రం సాధించిన ప్రగతి, అభివృద్ధిని కొనసాగించేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతతో ముందుకు సాగాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఎం. గిరీష్, మేనేజర్ లక్ష్మన్న, శానిటేషన్ ఇన్‌స్పెక్టర్ నరేష్, మాజీ చైర్‌పర్సన్, మాజీ కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధులు, పట్టణ ప్రముఖులు, మున్సిపల్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. అనంతరం పాల్గొన్న వారందరికీ తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.



# బాసర లో సీట్లు సాధించిన తూడుకుర్తి విద్యార్థులు

## -సన్మానించిన పాఠశాల సిబ్బంది
## -అభినందించిన ఎమ్మెల్యే-ఎంపీ-ఎమ్మెల్సీ

**నాగర్ కర్నూల్ : జూన్ 02 (ప్రజా జ్యోతి)**
2025-26 విద్యా సంవత్సరంలో పదో తరగతి పరీక్షల్లో నాగర్‌కర్నూల్ మండలం తూడుకుర్తి గ్రామానికి చెందిన ఇద్దరు విద్యార్థులు ఉత్తమ మార్కులు సాధించారు.వీరిలో 562 మార్కులతో నాజ్నీన్ బేగం మొదటి టాపర్‌గా,557మార్కులతో ఎండి.సుఫియాన్ రెండవ టాపర్‌లుగా నిలిచారు. ఉత్తమ ప్రతిభ కనపర్చిన విద్యార్థులను పాఠశాల సిబ్బంది ప్రైజ్ మనీ,శాలువాలతో సన్మానించిఅభినందించారు.అనంతరం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే డా.కుచుకుళ్ల రాజేష్ రెడ్డి,ఎమ్మెల్సీ కుచుకుళ్ల దామోదర్ రెడ్డి,ఎంపీ.డా.మల్లు రవి లు విద్యార్థులను సన్మానించి భినందనలు తెలిపారు.ఈ సందర్భంగా వారుమాట్లాడుతూ ఒక గ్రామ పాఠశాల విద్యార్థులు బాసరలో సీట్లు సాధించి తమ పాఠశాలకు, గ్రామానికి,తల్లిదండ్రులకు,ఉపాధ్యాయులకు గర్వకారణంగా నిలిచారని అన్నారు.టాపర్లుగాప్రతిభ కనపర్చిన విద్యార్థులకు ల్యాప్‌టాప్‌లు ఇప్పించాలని




విన్నవించగా ఎమ్మెల్యే కుచుకుళ్ల రాజేష్ రెడ్డి,ఎంపీ మల్లు రవి లు అంగీకరించి త్వరలోనే ఇద్దరు విద్యార్థులు ల్యాప్‌టాప్‌లు ఇప్పిస్తామని హామీ ఇచ్చారు.5

# ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు హరిబాబు ను సన్మానించిన ఎంపీ-ఎమ్మెల్యే



**నాగర్ కర్నూల్ : జూన్ 02 (ప్రజా జ్యోతి)**
ఇటీవల జిల్లా కేంద్రంలో నిర్వహించిన పట్టణ ఆర్యవైశ్య అధ్యక్ష ఎన్నికలలో విజయం సాధించిన బిళ్ల కంటి హరిబాబును మంగళవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎంపీ డాక్టర్.మల్లురవి ఎమ్మెల్యే డాక్టర్ రాజేష్ రెడ్డి లు సన్మానించారు.ఈ సందర్భంగా ఆర్య వైశ్యులు ఎదుర్కొంటున్న పలు సమస్యలను బిల్లకంటి హరిబాబు వారికి వివరించారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య నాయకులు కొట్ర బలరాం,ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు వంకేశ్వరం నిరంజన్,మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు హబీబ్-ఉర్-రహమాన్,జిల్లా కార్యదర్శి కొత్త శ్రీనివాసులు,బిజినపల్లి మాజీ జడ్పిటిసి పరుశ రాములు,ఆర్యవైశ్యసంఘం నాయకులు,కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ సాధారణ ఆసుపత్రిలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

## -మాతా శిశు సంరక్షణలో పురోగతి సాధించిన జిల్లా
## -ఆసుపత్రి సూపరింటెండెంట్ డా.ఉషారాణి

**నాగర్ కర్నూల్ : జూన్ 02 (ప్రజా జ్యోతి)**
తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు నాగర్ కర్నూలు జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ సాధారణ ఆసుపత్రిలో మంగళవారం నాడు ఘనంగా నిర్వహించారు.13వ, తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకల సందర్భంగా ఆసుపత్రి సూపర్డెంట్ డాక్టర్ ఉషారాణి జాతీయ పతాక ఆవిష్కరణ నిర్వహించి,జాతీయ గీతంతో వందన సమర్పణ చేసిన అనంతరం ఆమె మాట్లాడుతూ లక్షలాదిమంది త్యాగ ఫలితమే తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం జరిగిందని,తెలంగాణ సాధించుకున్నఅనంతరం ఆరోగ్యప్రగతి విశేషంగా జరుగుతుందన్నారు.దేశంలోనే తెలంగాణలో ఉన్న మెడికల్ సీట్లు ఏ రాష్ట్రంలో అందుబాటులో లేవన్నారు.ఈ ఆస్పత్రిలో పనిచేస్తున్న వైద్యులు,నర్సింగ్ అధికారులు,పారామెడికల్ సిబ్బంది,ఇతరులు ప్రతి ఒక్కరు తమ వంతు కర్తవ్యంగా ఆరోగ్య సేవలందిస్తూ,తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి తోడ్పాటు కావాలని,జిల్లాలోని ప్రతి ఒక్కరు ఆరోగ్యంగా ఉన్నప్పుడే కుటుంబం అభివృద్ధి,సామాజిక అభివృద్ధి తోడ్పాటు అవుతుందని అన్నారు.మాతా శిశు



మరణాలు గణనీయంగా తగ్గాయని,ప్రకృతిలో మార్పులతో జరిగే నూతన వ్యాధులను అరికట్టలో వైద్యులు,ఆరోగ్య సిబ్బంది విశేష కృషి ఉన్నట్లు ఆమె తెలిపారు.ఆసుపత్రిలో సాధారణ చికిత్సల నుండి వెంటిలేటర్ చికిత్స వరకు ఉన్నతి జరిగిందని ప్రసవాలు,ఇతర శస్త్ర చికిత్సలు జరుగుతున్నాయన్నారు.వేడుకలలో భాగంగా వైద్యులు పలువురు ప్రసంగించి సివిల్ సర్జన్ ఆర్ఎంఓ డాక్టర్. రవి శంకర్ రచించిన తెలంగాణ పాట పాడడంతో అభినందించారు.ఈ కార్యక్రమంలో నర్సింగ్ సూపర్డెంట్ మంజుల, ఏ.డి.సి.జే. వసంత్ కుమార్,ఆర్.ఎం.ఓ వైద్యులు, డాక్టర్ రవి శంకర్,డాక్టర్ హనుమంత్ రావు,డాక్టర్ ప్రశాంత్ డాక్టర్ రోహిత్, కార్యాలయ సూపర్డెంట్ రామచంద్రయ్య,ఇతర వైద్యులు,ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

# పెండింగ్ అలవెన్స్ మంజూరు చేయాలని మెప్మా ఆధ్వర్యంలో ఎంపీ మల్లు రవికి వినతి



**నాగర్ కర్నూల్ : జూన్ 02 (ప్రజా జ్యోతి)**
పట్టణ పేదరిక నిర్మూలన సంస్థలో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పనిచేస్తున్న ఉద్యోగులకు బకాయి ఉన్న రెండు సంవత్సరాల అలవెన్స్ ను వెంటనే మంజూరు చేసే విధంగా చూడాలని మెప్మా ఉద్యోగుల ఆధ్వర్యంలో మంగళవారం ఎంపీ డా.మల్లు రవి,ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి కి వినతి పత్రం సమర్పించారు.ప్రభుత్వం పే స్కేల్ అమలు చేస్తూ నిర్ణయం తీసుకున్నదని అయితే వాటికి సంబంధించి బకాయి ఉన్న అలవెన్సులు ఇప్పటికీ మంజూరు కాలేదని సంబంధితఅధికారులకు సూచించి అలవెన్సు మంజూరుఅయ్యేగా చూడాలని వినతి పత్రంలో కోరారు.ఈ కార్యక్రమంలో మెప్మా డిఎంసి శ్వేత,టీఎంసీ శంకర్ ఇతర ఉద్యోగులు పాల్గొన్నారు.

# ట్రిపుల్ ఐటి సీట్లు సాధించిన మార్చాల విద్యార్థినీలు

**కల్వకుర్తి,జూన్ 2 (ప్రజా జ్యోతి):**
2025-26 విద్యా సంవత్సరంలో 10వ తరగతి పరీక్షల్లో కల్వకుర్తి మండలం మార్చాల ఉన్నత పాఠశాల విద్యార్థినిలు ట్రిపుల్ ఐటీ లో సీట్లు సాధించడం పట్ల స్థానిక సర్పంచ్ తలసాని కృష్ణారెడ్డి విద్యార్థులను అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను పాఠశాల ప్రధానోపాధ్యాయులతో కలిసి ఘనంగా సన్మానించారు.మార్చాల గ్రామ పాఠశాల విద్యార్థులు ట్రిబుల్ ఐటీ లో సీట్లు సాధించి పాఠశాలకు గ్రామానికి తల్లిదండ్రులకు ఉపాధ్యాయులకు గర్వకారణంగా నిలిచారని సర్పంచ్ పేర్కొన్నారు. విద్యార్థులు అన్ని రంగాల్లో ముందుకు కొనసాగాలన్నారు విద్యార్థులకు అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ నిజాముద్దీన్, పంచాయతీ కార్యదర్శి రమేష్, స్కూల్ చైర్మన్, ప్రధానోపాధ్యాయులు వెంకటరమణ, వార్డు సభ్యులు కిషోర్, రాజశేఖర్, బాలరాజ్, జంగమయ్య, మల్లేష్, మాజీ ఎంపిటిసి మల్లేష్, మాజీ వార్డు సభ్యులు లింగం, ఉపాధ్యాయులు విద్యార్థుల తల్లిదండ్రులు ఉన్నారు.



# ఎస్ఎస్సీలో 577 మార్కులు సాధించి ఐ ఐ ఐ టి లో సీటు దక్కించుకున్న ఆరాధ్య



**జడ్చర్ల, జూన్ 2 ( ప్రజా జ్యోతి ) :**
జడ్చర్ల మండలం పెద్దాదిరాల్ల జెడ్పీహెచ్ఎస్‌కు చెందిన విద్యార్థిని ఎం. ఆరాధ్య 2026 మార్చిలో నిర్వహించిన ఎస్ఎస్సి పరీక్షల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి 577 మార్కులు సాధించింది. ఈ ప్రతిభతో మహబూబ్‌నగర్‌లో ప్రారంభమైన ఐ ఐ ఐ టిలో ప్రవేశం పొందింది. ఎస్ఎస్సిలో అత్యధిక మార్కులు సాధించి ఐ ఐ ఐ టి మహబూబ్‌నగర్‌లో సీటు దక్కించుకున్న ఆరాధ్యను పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం. మల్లయ్య, ఉపాధ్యాయ బృందం, గ్రామ సర్పంచ్ శ్రీనివాస్ గౌడ్, గ్రామ పెద్దలు, గ్రామస్తులు ఘనంగా అభినందించారు. ఈ సందర్భంగా ఆరాధ్య భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆకాంక్షించారు. ఇటీవల జడ్చర్లలో నిర్వహించిన సీఎం సభలో విద్యార్థుల అభిప్రాయాలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అడిగి తెలుసుకున్న సమయంలో మాట్లాడిన విద్యార్థుల్లో ఆరాధ్య కూడా ఉండడం విశేషంగా నిలిచింది.విద్యాభ్యాసంలోనే కాకుండా ఆత్మవిశ్వాసం, వాక్చాతుర్యంతో ప్రత్యేక గుర్తింపు పొందిన ఆరాధ్య విజయంపై గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఆమె సాధించిన ఘన విజయం పాఠశాలకు, గ్రామానికి గర్వకారణంగా నిలిచిందని పలువురు అభిప్రాయపడ్డారు. ఆరాధ్యను ఆదర్శంగా తీసుకుని మరిన్ని విద్యార్థులు ఉన్నత లక్ష్యాలతో ముందుకు సాగాలని ఉపాధ్యాయులు సూచించారు.

# జిల్లా పోలీస్ కార్యాలయంలో ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**నాగర్ కర్నూల్ : జూన్ 02 (ప్రజా జ్యోతి)**
తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాలను పురస్కరించుకొని జిల్లా పోలీస్ కార్యాలయంలో ఎస్పీ డాక్టర్ సంగ్రామ్ సింగ్ జి పాటిల్ జాతీయ పతాకాన్ని ఎగురవేశారు.ఈ సందర్భంగా ఎస్పీ సంగ్రామ్ సింగ్ మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాల సుదీర్ఘ పోరాటం తర్వాత తెలంగాణ ప్రత్యేక రాష్ట్రంగా అవతరించిందని,నీళ్లు,నియామకాలు, నిధుల డిమాండ్ తో ఏర్పడిన తెలంగాణ రాష్ట్రం ప్రస్తుతం అభివృద్ధి పథంలో దూసుకుపోతుందని తెలంగాణ ప్రజల ఆకాంక్షలు నెరవేరాలని,భద్రతల పరిరక్షణలో పోలీసుల పాత్ర చాలా కీలకమని, ప్రజలకు మరింత చేరువై బాధ్యతాయుతమైన సేవలందించడం ప్రతి పోలీస్ సిబ్బంది బాధ్యత అని అన్నారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ ఎన్.వెంకటేశ్వర్లు,డిసిఆర్బి సీఐ ఉపేందర్ రావు, ఆర్.ఐ.జగన్,ఆర్ఎస్ఐ శివాజీ,ఎస్సైలు రమేష్, పర్వతాలు,నరేష్,వెంకట్ రెడ్డి సిబ్బంది ఉన్నారు.



# మైనర్ బాలికను మాయమాటలతో తీసుకెళ్లిన యువకుడు అరెస్ట్

## పోక్సో, ఎస్సీ/ఎస్టీ చట్టాల కింద కేసు నమోదు: డీఎస్పీ నల్లపు లింగయ్య.

నారాయణపేట ప్రతినిధి జూన్ 02 ప్రజా జ్యోతి

నారాయణపేట జిల్లా, ధన్వాడ మండలంలోని ఒక గ్రామానికి చెందిన ఒక మైనర్ బాలిక అదృశ్యమైన ఘటనపై నారాయణపేట పోలీసులు వేగంగా స్పందించి నిందితుడిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, కిష్టాపూర్ గ్రామానికి చెందిన ఒక మైనర్ బాలికను అదే గ్రామానికి చెందిన యువకుడు వివాహం చేసుకుంటానని నమ్మించి, తల్లిదండ్రులకు తెలియకుండా తన వెంట తీసుకెళ్లినట్లు ఆరోపణలు వచ్చాయి. ఈ విషయమై బాలిక తండ్రి సోమవారం ధన్వాడ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయాగ, ఎస్సై వెంకటేష్ గౌడ్ కేసు నమోదు చేశారు.ఫిర్యాదు అందుకున్న వెంటనే నారాయణపేట పట్టణ డీఎస్పీ లింగయ్య పర్యవేక్షణలో పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. సేకరించిన ఆధారాలు, బాధిత కుటుంబ సభ్యుల ఫిర్యాదు, ప్రాథమిక విచారణ ఆధారంగా నిందితుడిపై సంబంధిత చట్టాల ప్రకారం కేసు నమోదు చేశారు.బాలిక మైనర్ కావడంతో పోక్సో (రాజూరా) చట్టంలోని సంబంధిత సెక్షన్లు, అలాగే బాధితురాలు షెడ్యూల్డ్ కులానికి చెందిన బాలిక కావడంతో ఎస్సీ/ఎస్టీ (అత్యాచార నిరోధక) చట్టంలోని సంబంధిత నిబంధనల కింద కేసు నమోదు చేసినట్లు డీఎస్పీ తెలిపారు.పోలీసులు నిందితుడిని గుర్తించి అదుపులోకి తీసుకుని విచారణ నిర్వహించింది. అనంతరం నిందితుడిని కోర్టులో హాజరుపరచగా, న్యాయస్థానం ఆదేశాల మేరకురిమాండ్‌కు తరలించారు. ఈ సందర్భంగా పోలీసులు తల్లిదండ్రులకు సూచిస్తూ, మైనర్ పిల్లల కదలికలపై అప్రమత్తంగా ఉండాలని, అనుమానాస్పద పరిస్థితులు గమనించిన వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌కు సమాచారం అందించాలని కోరారు. మహిళలు, బాలికల భద్రతకు పోలీసులు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నారని, ఇలాంటి కేసుల్లో నిందితులపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని డీఎస్పీ తెలిపారు.



# కేరళ రోడ్డు ప్రమాద బాధితులను పరామర్శించిన తూడి శారదా రెడ్డి



**వనపర్తి, జూన్ 2 (ప్రజాజ్యోతి):**

ఇటీవల కేరళలో జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడి చికిత్స అనంతరం వనపర్తిలోని తన నివాసంలో విశ్రాంతి తీసుకుంటున్న జయసుధ మధుసూదన్ గౌడ్, లక్ష్మీ రవి యాదవ్ ను ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి సతీమణి శారదా రెడ్డి మంగళవారం పరామర్శించారు. ఈ సందర్భంగా బాధితులతో మాట్లాడి ప్రమాదానికి సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకున్నారు. తాము ప్రయాణిస్తున్న వాహనం డివైడర్‌ను బలంగా ఢీకొనడంతో ప్రమాదం జరిగిందని, ఈ ఘటనలో పలువురికి గాయాలయ్యాయని వారు తెలిపారు. కేరళలోనే ప్రాథమిక చికిత్స పొందిన అనంతరం స్వగ్రామానికి వచ్చామని చెప్పారు. ప్రస్తుతం ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉందని, ఎలాంటి ఇబ్బందులు లేవని బాధితురాలు పేర్కొన్నారు. ఆరోగ్యం పూర్తిగా కోలుకునే వరకు విశ్రాంతి తీసుకోవాలని, వైద్యుల సూచనలు తప్పనిసరిగా పాటించాలని శారదా రెడ్డి సూచించారు. తమరినీ శారదా రెడ్డికి పరామర్శించి ధైర్యం చెప్పిన జయసుధ మధుసూదన్ గౌడ్, లక్ష్మీ రవి యాదవ్ కృతజ్ఞతలు తెలిపారు.

# జన్మదిన వేడుకలు ఘనంగా జరుపుకున్న మాజీ కౌన్సిలర్ పసుపుల కృష్ణ



**కొల్లాపూర్ జూన్ 2 ప్రజా జ్యోతి**

గత ప్రభుత్వంలో నన్ను నమ్మి నాకు నాలుగవ వార్డు కౌన్సిలర్ గా బీఫామ్ టికెట్ ఇచ్చి పార్టీ గెలిపించి బాధ్యతలు అప్పజెప్పిన భారత రాష్ట్ర సమితి పార్టీకి పార్టీ పెద్దలకు కృతజ్ఞతలు, అదేవిధంగా నన్ను నమ్మి వార్డు ప్రజలు ఓట్లు వేసి గెలిపించి బాధ్యతలు భరోసాను ఇచ్చిన పార్టీని ప్రజలను నా తోటి శ్రేయోభిలాషులలో ఇప్పటికీ మరువను. నాలుగో వార్డు కౌన్సిలర్ బడుగు బలహీన వర్గాల నేత దళిత జాతి ముద్దుబిడ్డ తన పదవి కాలం ఉన్నంతవరకు నాలుగో వార్డ్ ప్రజల కు కావలసిన ప్రజలు సంక్షేమ పథకాలు అందించి వార్డు వీధిలైట్లు సీసీ రోడ్లు డ్రైనేజీ కాలువలు కాలనీని అంగరంగ వైభవంగా తీర్చి పరిశుభ్రతంగా ఉంది ఇప్పుడు అంటే కారణం మాజీ కౌన్సిలర్ పసుపుల కృష్ణ, ప్రజల సమస్య పైన జాతి ప్రయోజనాల కోసం నిత్యం శ్రమించి నాలుగో వార్డ్ లో పార్కు జిమ్ ఏర్పాటు చేసి కాలేజీ యువతకు ఆదర్శంగా నిలిచిన నాయకుడు మాజీ పసుపుల కృష్ణ. ఆయనకు మద్దతుగా సపోర్టు సహకారాలు పార్టీ పరంగా అందించిన మాజీ ఎమ్మెల్యే హర్షవర్ధన్ రెడ్డి, వార్డు ప్రజలకు తన శక్తి మేరకు కృషి చేసిన అని వివరించారు. అనంతరం పసుపుల కృష్ణ జయంతి వేడుకలను బిఆర్ఎస్ పార్టీ ఆఫీసులో భారత రాష్ట్ర సమితి పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు ఆదివారంలో పుట్టిన రోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు. పార్టీ ముఖ్య నాయకులు పాల్గొని అతనికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలుపుతూ శాలువతో సత్కరించి కేక్ కట్ చేసి అంగరంగ వైభవంగా జయంతి వేడుకలు. బిఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ. అతనికిమాజీ ఎమ్మెల్యే హర్షవర్ధన్ రెడ్డి ఆశీర్వాదాలు ఎల్లవేళలా ఉంటాది అని పార్టీ నాయకులు వివరించారు, మాజీ కౌన్సిలర్ పసుపుల కృష్ణ నిరంతరం ప్రజల సమస్య పైన మాట్లాడుతూ అనేక సంక్షేమ పథకాలు ప్రజలకు అందిస్తూ ప్రతిపక్ష పార్టీకి కౌంటర్లు వేస్తూ పార్టీని బలోపేతం చేస్తూన్న నాయకుడు పసుపుల కృష్ణ, దళిత జాతి ముద్దుబిడ్డ పశుపుల కృష్ణ జయంతి వేడుకలు ఘనంగా పార్టీ ఆఫీస్ ఆవరణలో జరుపినందుకు, మాజీ కౌన్సిలర్ పసుపుల కృష్ణ పార్టీ నాయకులకు పేరుపేరునా తెలంగాణ ఉద్యమ అభివందనాలు తెలిపారు.కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**నాగర్ కర్నూల్ : జూన్ 02 (ప్రజా జ్యోతి)**

నాగర్ కర్నూల్ మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని వివిధ గ్రామాలలోని మంగళవారం ప్రభుత్వ పాఠశాల లు,ప్రయివేటు పాఠశాలలు, గ్రామ పంచాయతీ కార్యాలయాలు,అంగన్వాడీ కేంద్రాలు,మహిళా సంఘాలలో త్రీవర్ణ పతాకాన్నిఆవిష్కరించి ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.గ్రామ పంచాయతీ కార్యాలయాలలో గ్రామ సర్పంచులు,ప్రభుత్వ పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. పోరాడి సాధించుకున్న తెలంగాణను బంగారు తెలంగాణగా తీర్చిదిద్దాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని తెలంగాణ సాధన కోసం ప్రాణత్యాగాలు చేసిన అమరవీరుల సేవలను భావితరాలకు తెలియజేయాలని సూచించారు.

# పెద్దాపూర్ లో 90 శాంతం మొదటి విడత ఇందిరమ్మ ఇళ్లు పూర్తి

**-లబ్ధిదారులకు ఇబ్బందులు లేకుండా అందుతున్న బిల్లులు**

**-పంచాయతీ కార్యదర్శి రాజేందర్ రెడ్డి**

**నాగర్ కర్నూల్ : జూన్ 02 (ప్రజా జ్యోతి)**

తెలంగాణ ప్రజా ప్రభుత్వం ప్రతిష్టాత్మాకంగాచేపట్టిన ఇందిరమ్మ మొదటి దశ ఇళ్ల నిర్మాణ పనులు నాగర్ కర్నూల్ మండలంలో పైలెట్ ప్రాజెక్ట్ గ్రామమైన పెద్దాపూర్ లో ముమ్మరంగా కొనసాగుతున్నాయని కార్యదర్శి రాజేందర్ రెడ్డి తెలిపారు.గ్రామంలో మొదటి విడతలో నలభైకి పైగా ఇల్లు మంజూరు కాగా ప్రస్తుతం 90% ఇళ్ళ పనులు పూర్తిచేసుకొని ఇప్పటికే కొంతమంది లబ్ధిదారులు గృహప్రవేశాలు చేసుకున్నారనిపంచాయతీ కార్యదర్శి రాజేందర్ రెడ్డి తెలిపారు. ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి ప్రభుత్వం ఆర్థిక సహాయంగా రూ-5 లక్షల నాలుగు విడతల్లో లబ్ద లబ్ధిదారుల ఖాతాలో జమ ఆవుతున్నాయని మొదటి బేస్మెంట్ దశలో ఒక లక్ష,రెండో స్లాబ్ దశ నిర్మాణం పూర్తయిన తర్వాత మరో లక్ష,మూడవ దశ స్లాబ్ పూర్తయిన తర్వాత రెండు లక్షలు,పూర్తి నిర్మాణం అయిన తర్వాత మరో లక్ష మొత్తం 5 లక్షల రూపాయలు లబ్ధిదారుల ఖాతాలో నేరుగా జమా అవుతున్నాయి.ఇటీవలే బేస్మెంట్ నిర్మాణం పూర్తి చేసిన లబ్ధిదారుల "పోస్ట్ ఆఫీస్" ఖాతాలో జమా అయిన ఒక లక్ష రూపాయలను కార్యదర్శి రాజేందర్ రెడ్డి కాంగ్రెస్ నాయకుడు బాలపీరు సమక్షంలో అందజేసారు.



## చందాపూర్ గ్రామంలో అవతరణ దినోత్సవ వేడుకలు



నాగర్ కర్నూల్ జూన్ 2 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)

తెలంగాణ రాష్ట్ర 13వ అవతరణ దినోత్సవం సందర్భంగా, జాతీయ జెండాను ఎగరవేసిఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం అమరులైన వారి త్యాగాలను మరువలేమని చందాపూర్ గ్రామ సర్పంచ్ తిప్పర్తి పవన్ రెడ్డి స్పష్టం చేశారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ స్ఫూర్తిని, కొనసాగిస్తూ చందాపూర్ గ్రామ అభివృద్ధికి దాహర్నిశలు కృషి చేస్తానని గ్రామ సర్పంచ్ తిప్పర్తి పవన్ రెడ్డి వ్యాఖ్యానించారు. అదేవిధంగా ప్రతి నెల వచ్చే జీతాన్ని కూడా గ్రామ అభివృద్ధి తోడ్పాటుకు ఉపయోగిస్తున్నారని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. గ్రామంలో మౌలిక సూక్తులు కల్పనకు ప్రత్యేక దృష్టి సారించినట్టు ఆయన స్పష్టం చేశారు. అదేవిధంగా ప్రజా ప్రతినిధులు గ్రామ పెద్దలు మహిళలు యువకులు తెలంగాణ రాష్టం సంక్షేమం అభివృద్ధిలో, దేశంలోనే అగ్రగామిగా నిలవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ తో పాటు విద్యార్థులు మేధావులు ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు

# ప్రశాంతి నిలయాన్ని సందర్శించిన డిప్యుటీ చీఫ్ లీగల్ ఎయిడ్ కౌన్సిల్ శ్రీరామ్ ఆర్య

నాగర్ కర్నూల్ : జూన్ 02 (ప్రజా జ్యోతి)

రాష్ట్ర హైకోర్టు ఆదేశానుసారం జిల్లా న్యాయ సేవ అధికార నాగర్ కర్నూల్ చైర్మన్ మరియు సెక్రెటరీ ఆదేశానూసారం బిజినపల్లి మండలం లూర్ధునగర్ లోని ప్రశాంత నిలయం వృద్ధాశ్రమాన్ని డిప్యూటీ చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ శ్రీరామ్ ఆర్యమంగళవారం సందర్శించి వృద్ధులతో మాట్లాడి యోగక్షేమాలను తెలుసుకుని మెనూ ప్రకారం ఆహారం అందిస్తున్నారా,మీకేమైనా సమస్యలుఉన్నాయా అని అడిగి వారిచే పాటలు పాడించి ఉత్సాహపర్చి జీవితంలో వృద్ధాప్య దశ అనేది చివరి దశ కాబట్టి ఆహ్లాదకరంగా,సంతోషకరంగా ఉండాలిని మీకు ఏమైనా సహాయం కావాలంటే మా సంస్థ తరఫున సహాయం అందిస్తామని అన్నారు. అనంతరం వృద్ధులకు పండ్లు,బిస్కట్ ప్యాకెట్లు పంపిణీ చేసారు. కార్యక్రమంలో అడ్వకేట్ శంకర్,ఆశ్రమం నిర్వాహకురాలు రవి కుమారి పాల్గొన్నారు.

